Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 122, పేజీలు - 08

ఆదివారం, జూలై 23, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## బండిని దించిందెవరు.?
## ఫిర్యాదులు చేసిందెవరు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు. తెలంగాణలో పార్టీకి గతంలో ఎన్నడూ లేనంత హైప్ తీసుకుచ్చిన నేత. కరుడుగట్టిన హిందూవాది మాస్ లీడర్ అధికార పార్టీతో ఢీ అంటే ఢీ అంటూ కొట్లాడిన నేత. 2020లో అధ్యక్ష బాధ్యతుల చేపట్టిన సంజయ్ మూడేళ్లు పార్టీకి మంచి హైప్ తీసుకొచ్చారు. ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిని మర్చొద్దని అధిష్టానం నిర్ణయించింది. అయితే సడెన్‌గా పక్షం క్రితం అధ్యక్షుడిని మార్చింది. బండిని తప్పించి బీజేపీ రాష్ట్ర పగ్గాలను కిషన్‌రెడ్డికి అప్పగించింది. సడెన్ మార్పు వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవయ్యాయి.

### ఫిర్యాదులే కారణం

బండి సంజయ్‌పై కొంతమంది ఆయన వ్యతిరేకులు అధిష్టానానికి ఫిర్యాదుచేశారని ప్రచారం జరిగింది. అది నిజమే అని సంజయ్ శుక్రవారం తెలిపారు. కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానానికి ఫిర్యాదులు చేయడం ఆపండి అని విన్నవించారు. దీంతో తనను తపిపంచడానికి కారణం ఫిర్యాదులే అని స్పష్టంగ చెప్పారు. ఫిర్యాదుల కారణంగా ప్రశాంతంగా పని చేసుకోలేకపోతున్నారని తెలిపారు.

### ఎవరు చేసుంటారు.?

పార్టీలోని కీలక నేతలంతా సమావేశంలో ఉన్న సమయంలోనే సంజయ్ ఫిర్యాదుల అంశాన్ని ప్రస్తావించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఎవరిపేరు చెప్పకపోయినా తెలియాల్సిన వారికి తెలియాలి అన్నట్లుగానే సంజయ్ ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని సమాచారం. అయితే సంజయ్‌పై ఫిర్యాదు చేసిందెవరు అన్న విషయమై ఇప్పుడు పార్టీలో అంతర్గత చర్చ జరుగుతోంది. సభలో ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కోమటిరెడ్డి రాజపపాల్‌రెడ్డి, ఇతర నేతలంతా సమావేశంలో ఉన్నారు. గతంలో పార్టీలో కొత్తగా చేరినవారు, పార్టీలో సంజయ్ అంటే గిట్టనివారే అధిష్టానానికి ఫిర్యాదు చేశారని ప్రచారం జరిగింది. కానీ సంజయ్ వ్యాఖ్యల తర్వాత ఎవరూ ఈ అంశం గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం.

### కాంగ్రెస్‌లా మారుతున్న బీజేపీ

ఇక బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌లా మారుతున్నట్లు కనిపిస్తుంది. బీజేపీ అంటే క్రమశిక్షణకు మారుపేరుగా ఉండేది. పార్టీ సిద్ధాంతాలకు, అధిష్టానం నిర్ణయాలకు కట్టుబడి ఉండే నేతలు

6లో ▶

## రాజస్థాన్‌కు తాకిన
## మణిపూర్ ఘటన

- మణిపూర్ ఘటనతో రాజస్థాన్ రాజకీయాల్లో ప్రకంపనలు
- ప్రధానిపై అశోక్ గెహ్లాట్ తీవ్ర విమర్శలు
- సొంత ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన మంత్రికి ఉద్వాసన

**జైపూర్ (ప్రశ్న న్యూస్)** ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్న వేళ రాజస్థాన్‌లో రోజురోజుకూ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే సొంత పార్టీలో సచిన్ పైలట్ వర్గంతో అంతర్గత పోరు ఎదుర్కొంటున్న సీఎం అశోక్ గెహ్లాట్ తాజాగా ఓ మంత్రిని పదవి నుంచి తొలగించారు. మణిపూర్ ఘటనపై రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు నిరసనలు తెలిపారు. అదే సమయంలో కలగజేసుకున్న మంత్రి రాజేంద్ర గుఢా





రాజస్థాన్‌లోనే మహిళలకు రక్షణ లేదని అలాంటి వారు మణిపూర్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మణిపూర్ ఘటనలపై మాట్లాడే కాంగ్రెస్ పార్టీ నేతలు రాజస్థాన్‌లో

6లో ▶

## దివ్యాంగుల పింఛన్ పెంపు

- దివ్యాంగులకు సీఎం కేసీఆర్ గుడ్‌న్యూస్
- ఆసరా పెన్షన్‌ను రూ. 4016 కు పెంచిన సర్కార్
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేసీఆర్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని దివ్యాంగులకు ఇస్తున్న ఆసరా పెన్షన్లను పెంచుతూ ప్రభుత్వం తీపి కబురు వినిపించింది. అయితే.. ఇప్పటివరకు దివ్యాంగులకు 3016 ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మరో వెయ్యి రూపాయలు పెంచుతూ రూ. 4016 ఇవ్వాలని నిర్ణయించింది. శనివారం సచివాలయంలో జరిగిన సుదీర్ఘ భేటీలో కేసీఆర్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసింది సర్కారు. అయితే.. పెంచిన పింఛన్లు ఈ నెల నుంచే అమలు చేయనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 5 లక్షల 20 వేల మంది లబ్ధి పొందనున్నారు. కాగా ఈ నిర్ణయంపై మంత్రులు హర్షం వ్యక్తం చేస్తూ

6లో ▶

## ఓటర్ల తనిఖీలో వాలంటీర్లు పాల్గొనడం
## రాజ్యాంగ విరుద్ధం



- ఇటీవల వాలంటీర్ వ్యవస్థపై తరచుగా స్పందిస్తున్న పవన్
- ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని తాజాగా ఆరోపణలు
- బీఎల్వోలతో కలిసి వాలంటీర్లు కూడా ఇంటింటికీ తిరుగుతున్నారని వెల్లడి
- ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** గ్రామ, వార్డు వాలంటీర్లు ఓటర్ల తనిఖీలో పాల్గొనడం చట్ట విరుద్ధమని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో

6లో ▶

## కేసీఆర్ పోటీపై
## ఇంట్రెస్టింగ్ చర్చ

- తెలంగాణలో ముందే ప్రారంభమైన ఎన్నికల ఫీవర్
- ఈసారి కేసీఆర్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్న చర్చ
- పెద్దపల్లి, కామారెడ్డి సహా నాలుగు ప్రాంతాల పేర్లు పరిశీలన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్నా కొద్ది రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. అందులోనూ అధికార పార్టీ బీఆర్ఎస్‌లో సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి. ఈసారి రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు గట్టిపోటీనే ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో జరిగిన రెండు దఫాల ఎన్నికల పరిస్థితి మాత్రం కచ్చితంగా ఉండదనే సంకేతాలు స్పష్టం కనిపిస్తున్నాయి. అయితే ఈ క్రమంలోనే సిట్టింగులకే మళ్లీ టికెట్లు ఇస్తామంటూ గులాబీ బాస్ ప్రకటించటం కూడా

6లో ▶



## వివేకా కేసులో కీలక పరిణామాలు

- వెలుగులోకి వైఎస్ సునీత వాంగ్మూలం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాబాయ్, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కేసుకు సంబంధించి పలు కీలక సాక్షుల వాంగ్మూలాలను గత నెల 30వ తేదీన సీబీఐ అధికారులు కోర్టుకు సమర్పించిన విషయం తెలిసిందే. ఆ విషయాలు శుక్రవారం వెలుగులోకి వచ్చాయి. తాజాగా, వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత

6లో ▶



## లంకకు మరో రామసేతు.?




- భారత్‌లో పర్యటించిన శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే
- ఇరుదేశాల మధ్య వంతెన నిర్మించాలని ప్రతిపాదన
- భారత్ - శ్రీలంక మధ్య పెట్రోలియం పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని వినతి

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రామాయణంలో రావణుడిని చంపి లంకలో ఉన్న సీతను తీసుకురావడానికి వానర సేన సముద్రంలో రామసేతను నిర్మించింది. అయితే దీని మీద ఎన్నో వివాదాలు ఉన్నప్పటికీ మెజారిటీ ప్రజలు మాత్రం సముద్రంలో ఇప్పటికీ ఉన్న నీటిమీద తేలియాడే రాళ్లు రామసేతుకు నిదర్శనమని విశ్వసిస్తారు. అయితే ప్రస్తుతం భారత్, శ్రీలంక దేశాల మధ్య కేవలం వాయు, నీటి మార్గాలే అందుబాటులో ఉన్నాయి. అయితే ఇరు దేశాల మధ్య రోడ్డు మార్గాన్ని నిర్మించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి

6లో ▶

## వారసుడి కోసం గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రయత్నం

- టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తారని హైకమాండ్‌కు సంకేతాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది అధికార బీఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ ఆశావహులు పెరిగిపోతున్నారు. కొంత మంది నేతలు పదవుల్లో ఉన్నప్పటికీ.. కుమారుల కోసం రంగంలోకి దిగుతున్నారు. ఈ జాబితాలోకి బీఆర్ఎస్ కీలక నేత గుత్తా సఖేందర్ రెడ్డి కూడా చేరారు. తాను ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకపోవచ్చు కానీ తన కుమారుడికి చాన్సివ్వాలని ఆయన కోరుతున్నారు. నేరుగా హైకమాండ్‌కు చెప్పారో లేదో కానీ మీడియా ప్రతినిధుల్ని పిలిచి తన మనసులో మాట చెప్పారు.

### గుత్తా అమిత్ రెడ్డి పోటీ కి ప్రయత్నాలు

గుత్తా సుఖేందర్ రెడ్డి నల్లగొండ నుంచి పలు మార్లు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం మండలి చైర్మన్ గా ఉన్నారు. ఆయన ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. అందుకే తన



కుమారుడికి చాన్సివ్వాలని ఆయన కోరుతున్నారు. గుత్తా అమిత్ రెడ్డి రానున్న ఎన్నికల్లో పోటీ చేయడానికి రెడీగా ఉన్నారని అంటున్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే అమిత్ రెడ్డి ఎన్నికల బరిలో ఉంటాడని ఆయన చెప్పుకొచ్చారు.

6లో ▶

## పర్సనల్ అటాక్‌కు
## నువ్వు రెడీ అయితే నేను రెడీ

- పొదిలి పట్టణంలో లోకేశ్ యువగళం
- పాత బస్టాండు సెంటర్ లో భారీ బహిరంగ సభ
- సీఎం జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చిన లోకేశ్
- క్యారెక్టర్ లెస్ ఫెలో అంటూ విమర్శలు
- స్విమ్మింగ్ పూల్ లో స్విమ్మింగ్ చేయక జాగింగ్ చేస్తామా? అంటూ సెటైర్

**ప్రకాశం (ప్రశ్న న్యూస్)** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రకు పొదిలి పట్టణంలో జనం పోటెత్తారు. పొదిలి పాతబస్టాండు సెంటర్ లో నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. సభాస్థలికి నలుదిక్కులా రోడ్లన్నీ కిటకిటలాడాయి. ఈ సభలో లోకేశ్ ప్రసంగిస్తూ సీఎం జగన్ పై తనదైన శైలిలో

6లో ▶



## 54 లక్షలమందికి
## కేసీఆర్ సమాధానం చెప్పాలి

- ఉద్యోగాల కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- ఇంటికో ఉద్యోగమని గద్దెనెక్కి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని విమర్శ
- 1.30 లక్షల పోస్టులు భర్తీ చేసినట్లు అవాస్తవాలు చెబుతోందని ఆరోపణ
- పేపర్ లీకేజీలతోనే కేసీఆర్ విశ్వసనీయత వెలుగులోకి వచ్చిందని ఎద్దేవా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉద్యోగాల కల్పనపై దమ్ముంటే తెలంగాణ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఉద్యోగాల పేరుతో గడిచిన తొమ్మిదేళ్లలో కాలయాపన చేసిన కేసీఆర్ ఈ సవాల్ స్వీకరించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఇంటికో ఉద్యోగమని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష పోస్టులు భర్తీ చేస్తామని, ఆ తర్వాత 80 వేల పోస్టులు భర్తీ చేస్తామని మరోసారి

6లో ▶



## పేరాల శేఖర్ జి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గడ్డం సాయికిరణ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఖాదీ, గ్రామీణ పరిశ్రమల జాతీయ మాజీ సభ్యులు పేరాల శేఖర్ జి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రైజింగ్ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయి కిరణ్, ఈ కార్యక్రమం లో టి ఆర్ వై ఎఫ్ సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, కటుకూరి రాంబాబు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన ప్రతి కంఠం సావిత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి బాలాజీ నగర్ డివిజన్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటి డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా నన్నపరాజు వెంకటరమణ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నాకు అవకాశం కల్పించిన పెద్దలకు, నాకు ఆశీర్వాదాలు అందించిన కుల బంధువులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి పశ్చిమ జిల్లా శాఖ మహిళా విభాగం గోమతి, ప్రభావతి సారధ్యంలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్రాజు కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతి కంఠం పూర్ణచంద్ర రాజు, భట్రాజు సంఘం యూత్ అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు, భట్రాజు సంఘం మహిళా అధ్యక్షురాలు ప్రతి కంఠం హేమలత , సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు గోపరాజు,పోతుమంచి ప్రకాశ్ రాజు,బొల్లెపల్లి గీత, సీతా రామ రాజు, వెంకటరమణ రాజు, మాధవి, లక్ష్మి ప్రసాద్ రాజు, ఊడిముడి గౌరీ కుమారి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మనోజ్ సాయి కి నివాళులు అర్పించిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) చిలుకనగర్ డివిజన్ భారాస సీనియర్ నాయకులు అంబటి జగదీష్ కుమారుడు మనోజ్ సాయి ముదిరాజ్ దశదిన కర్మ కి హాజరై నివాళులు అర్పించిన బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇల్లు పరిశీలించిన అధికారులు



సనత్ నగర్(ప్రశ్న న్యూస్) హైదరాబాదులో గత ఐదు రోజులుగా కుండ పోతా వర్షాలు పడుతున్నందున సనత్ నగర్ డివిజన్ అల్లావుద్దీన్ కోటీలో కురిసిన వర్షానికి ఇంటి యజమాని మహమ్మద్ ఇషాక్ ఇల్లు కూలిపోవడంతో అక్కడ స్థానిక జనరల్ సెక్రెటరీ అశ్రఫ్ డివిజన్ ప్రెసిడెంట్ కొలను బాల్ రెడ్డికి సమాచారం ఇవ్వడంతో వెంటనే డివిజన్ ప్రెసిడెంట్ అక్కడికి వెళ్లి అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది అధికారులు బాలనగర్ ఎమ్మార్వో అలేఖ్య జిహెచ్ఎంసి డిఎంసి మోహన్ రెడ్డి డిఆర్ ఎఫ్ ఫోర్స్ మరియు టౌన్ ప్లానింగ్ ఎసిపి రమేష్ అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు ఎమ్మార్వో అలేఖ్య ఒక వారం రోజుల్లో జరిగిన నష్టానికి నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అల్లావుద్దీన్ కోటి ప్రెసిడెంట్ కరీంలా జిఎస్ అశ్రఫ్ ఫాసిల్ రఫీక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మనోజ్ సాయి కి నివాళులు అర్పించిన గడ్డం సాయి కిరణ్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) చిలుకనగర్ డివిజన్ భారాస సీనియర్ నాయకులు అంబటి జగదీష్ కుమారుడు మనోజ్ సాయి ముదిరాజ్ దశదిన కర్మ కి హాజరై నివాళులు అర్పించిన టి ఆర్ వై ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయికిరణ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ 23 సంవత్సరాల వయసులోనే సాయి మనోజ్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని ఆ భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ కుటుంబానికి ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంపత్, టి ఆర్ వై ఎఫ్ సభ్యులు రఘు రెడ్డి, రాంబాబు, పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో బండి రమేష్ పర్యటన



శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ నందు లోతట్టు ప్రాంతాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ శనివారం పర్యటించి సమస్యలను పరిశీలించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు కాలనిలో లోతట్టు ప్రాంతాలలోని ప్రజల ప్రముతంగా ఉండాలన్నారు. ప్రధానంగా బసవతారక నగర్ లోని గుడిసెలు నీట మునిగిపోయాయని తెలుసుకొని ఆ ప్రాంతాన్ని సందర్శించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈమెరకు బస్తీ వాసులు తమ ఇళ్ళు కూలగొట్టారని,పాములు, తేళ్లు,పందులు సంచరిస్తున్నాయని అధ్వానమైన స్థితిలో ఉన్నామని తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా తమకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చే విధంగా చూడాలని ఆయనను కోరారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంగారం సంగారెడ్డి,ప్రభాకర్, సత్యరెడ్డి,సాయన్న,వై.వి రమణ,బిఆర్ యువసేన నేతలు కిషోర్ రెడ్డి,సందీప్ రెడ్డి, సునీల్ రెడ్డి,అక్షయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కరిపే అనిల్ కుమార్ వంజరి

### కాంగ్రెస్ పార్టి అభ్యున్నతికి కృషి చేస్తా



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని ప్రతి కార్యకర్తను, ప్రతి విధ్యార్ధిని ,యువకులను కలుపుకొనిపోతు సమాచారాన్ని కింది స్తాయి వరకు అందిస్తు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగ ఎన్నికైన మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రేస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కరిపె అనిల్ కుమార్ వంజరి అన్నారు. తనపైన వున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండ కోఆర్డినేటర్ గా నాకు సముచిత స్థానం కలిపించిన ఐవైసీ సోషల్ మీడియా నేషన్ హెడ్ మనుజైన్ కి, టిపిసిసి అధ్యక్షులు పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డికి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల్ నియోజకవర్గం కరిపె శంకర్ మేడ్చల్ మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్, కు ఈ సందర్భంగా కరిపె అనిల్ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ మద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞములో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలో అవధానుల వసంత శర్మ కుటుంబ సభ్యుల నిర్వహిస్తున్న వేదమూర్తులు, బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మచే శ్రీ శ్రీ మద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞమ రాంపల్లి జయశ్రీ శ్రీహరి నిర్వహిస్తున్న బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర్ శర్మ శ్రీ మద్దేవి భాగవతం భాగవతంలో శనివారం ఏఐసీసీ సెక్రెటరీ, ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## ఈ నెల 25న మెదక్ టీఎన్జీవో భవన్ లో జరిగే ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) టీఎన్జీవో భవన్ లో జరిగే ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలని కొల్చార%శీ% మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అర్కెల ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు ఎస్సీ ల ఏబీసీడీ వర్గికరణ సాధనతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాంచేదోరణి వీడాలని ఆగస్ట్ రెండవ వారంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప సభ కోసం ఈ నెల 25న మెదక్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సభ కు గౌరవ మన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారు కొల్చారం మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పరామర్శలు పలకరింపుల్లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల పోశం అనారోగ్యంతో ఉండగా ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు అడిగి తెలుసుకున్నారు . అలాగే కనపర్తి రామస్వామి ఇటీవల హార్ట్ ఆపరేషన్ కాగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కొండపర్తి శ్రీహరి కుమారునికి ఇటీవల వివాహం కాగా నూతన వధూవరులని ఆశీర్వదించారు.

## బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ చెందిన జై రాభి ( 70) అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బి ఎల్ అర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ ప్రతినిధి శ్రీశైలం యాదవ్ 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా,సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు ,పేపర్ శ్రీను, సురేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డెయిరీని అందరూ ఆదరించాలే జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



మంథని( ప్రశ్న న్యూస్) నాణ్యమైన పాల ఉత్పత్తులకు కరీంనగర్ డెయిరీ కేరాఫ్‌గా నిలుస్తుందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో ఏర్పాటుచేసిన కరీంనగర్ డెయిరీని ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా డెయిరీకి వినియోగదారుల నుంచి ఎలా స్పందన వస్తోందని, ఆదాయ వ్యయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు అందించే పాలతోనే ఉత్పత్తులను తయారు చేస్తారని, పాల ఉత్పత్తులు ఎంతో రుచిగా ఉంటాయన్నారు. అలాగే కరీంనగర్ డెయిరీ పాలు ఎంతో నాణ్యతతో కూడి ఉంటాయని, మన రైతుల నుంచి సేకరించిన పాలేనని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని ఎంతో మంది రైతులు పాలతోనే ఉపాధి పొందుతున్నారని, అలాంటి వారికి కరీంనగర్ డెయిరీ ఎంతో తోడ్పాటు నందిస్తుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే కరీంనగర్ డెయిరీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు కు గ్రామ పంచాయతీ కార్మికుల వినతి పత్రం



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండల గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి తమ డిమాండ్స్ ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామ పంచాయితి కార్మికుల డిమాండ్స్ నెరవేర్చాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలనీ,పి.ఆర్.సి లో నిర్ణయించిన మినిమన్ బెసిక్కు వేతనంగా చెల్లించాలన్నారు. జీవో నెం. 60 ప్రకారం స్వీపర్లకు రూ.15 వేల 600 లుకారోబార్, బిల్ కలెక్టర్లకు రూ. 19 వేల 500 లు కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22 వేల 750 లు నిర్ణయించి చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కేటాయించి, ఆ గ్రాంట్ నుండే వేతనాలనుచెల్లించాలన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికుల్ని పరిగణించాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న వారందరికీ వేతనాలుపెంచాలన్నారు. వివిధ పంచాయతీలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అదనంగా నియమించిన కార్మికులందరికీ వేతనాలు నిర్ణయించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. జీవో నెంబర్ 51 ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. వివిధ కేటగిరీలన్నింటినీ యధావిధిగా కొనసాగించాలి. కారోబార్ బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి. వారికి పంచాయతీ అసిస్టెంట్ గా నామకరణం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గతంలో ప్రకటించిన ఎక్స్గ్రేషియా పేరిట 2లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పథకాన్ని 5 లక్షలకు పెంచాలి. వయస్సు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్గారూ.5 లక్షలు ఇవ్వాలి. విధి నిర్వహణ ప్రమాదాల్లో మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలి. ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి. సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్ మరియు సరిపడా చెప్పులు సభ్యులు నూనెలు ఇవ్వాలి. వాటిని నగదు రూపంలో అలవెన్స్ చెల్లించాలి. సిఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి. ఆదివారం, పండుగ సెలవులు,జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి. కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలి. కార్మికులకు సంబంధించిన అంశాలలో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యాన్ని అరికట్టాలి. అలా జోక్యం చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలనీకోరారు. ఈ కార్యక్రమంలో మంథని మండలం అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సంపాదకీయం

# సెమి ఫైనల్స్ పై పార్టీలు దృష్టి

లోక్‌సభ ఎన్నికలకు ముందు పొలిటికల్ హీట్ పెరుగుతోంది. భారత జాతీయాభివృద్ధి సమిష్టి కూటమి (ఇండియా) వర్సెస్ ఎన్డీఏ కూటమిలు వరుస సమావేశాలు నిర్వహిస్తూ బలాలను పెంచుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం ఒకే వేదికపైకి వచ్చిన ప్రతిపక్ష పార్టీలు తమ కొత్త కూటమికి భారత జాతీయాభివృద్ధి సమిష్టి కూటమి (ఇండియా) అనే పేరు ఖరారు చేశాయి. ఐ - ఇండియన్, ఎన్ - నేషనల్, డి - డవలప్‌మెంటల్, ఐ - ఇంక్లూజివ్, ఎ - అలయెన్స్ (ఐఎన్‌డిఐఎ)గా మార్చారు. అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే), భారత జాతీయాభివృద్ధి సమిష్టి కూటమి (ఇండియా) సమావేశాలకి దీటుగా బల బలాలను ప్రదర్శించేందుకు రెడీ అయ్యాయి. ఎన్డీయే కూటమిలో మరికొన్ని కొత్త పార్టీలు సైతం చేరనున్నట్లు తెలుస్తోంది. లోక్ జనశక్తి పార్టీ, ఒ.పి.రాజ్‌భర్ నేతృత్వంలోని ఎస్‌బీఎస్పీ, హిందూస్తానీ అవామ్ మోర్చా వంటి పార్టీలు అధికార కూటమిలో చేరేందుకు సిద్ధంగా వున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికలు.. ఆ తర్వాత వచ్చే ఏడాది జరగనున్న సాధారణ ఎన్నికలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలోనే పార్టీలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టిన బీజేపీ.. ఇక నుంచి భాగస్వామ్య పక్షాల వైపు చూస్తోంది. 2019 ఎన్నికల తర్వాత ఒక్కొక్కరిగా ఎన్డీఏలోని పార్టీలను దూరం పెట్టిన కమలం పార్టీ. విపక్షాలన్నీ ఏకమవుతున్న సమయంలో వేళ ఎన్డీఏ సమావేశం కీలకంగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వము ఎన్నికల శంఖారావానికి సిద్ధమవుతోంది. ఈ సంవత్సరం చివర్లో జరిగే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందుగానే రంగం సిద్దం చేసుకుంటుంది. భారత జాతీయాభివృద్ధి సమిష్టి కూటమి (ఇండియా) , ఇటు ఎన్డీఏ కూటములకు దూరంగా ఉన్న పలు పార్టీలకు చేర్చుకోవాలని రెండు కూటములు ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు గతంలో ఎన్డీఏలో ఉండి.. కూటమి నుంచి బయటకు వెళ్లిన పార్టీలను కూడా మళ్లీ ఎన్డీఏలో కలుపుకోవాలని బీజేపీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎన్డీఏ కూటమిలో ఉండే కొన్ని పార్టీలు బీజేపీతో తెగదెంపులు చేసుకుని బయటకు వెళ్లాయి. ఇందులో జేడీఎస్, టీడీపీ, శిరోమణి అకాళీదళ్ సహా వివిధ పార్టీలు 2019 తర్వాత బీజేపీ విధానాలతో ఎన్డీఏ కూటమిలో ఉండలేక బయటకు వచ్చాయి. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఈ పార్టీల మద్దతు బీజేపీకి అవసరం కానుంది. ఈ నేపథ్యంలో మళ్లీ ఆ పార్టీలను ఎన్డీఏ గూటికి చేర్చాలని బీజేపీ అధిష్ఠానం పావులు కదుపుతోంది. వీటితోపాటు అటు భారత జాతీయాభివృద్ధి సమిష్టి కూటమి (ఇండియా) , ఇటు ఎన్డీఏ కూటముల్లో లేని వైసీపీ సహా పలు ప్రాంతీయ పార్టీలను కూడా వచ్చే ఎన్నికల నాటికి ఎన్డీఏలో చేర్చుకునేలా బీజేపీ పెద్దలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్డీఏలో నుంచి 2018లో కూటమి టీడీపీ నుంచి వైదొలగింది. ఎన్డీఏ కూటమిలో టీడీపీతో పాటు లోక్ జనశక్తి పార్టీ - ఎల్‌జేపీ, అకాలీదళ్ తదితర పార్టీలను చేర్చుకుని కూటమి బాలాన్ని పెంచుకొనే ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. 2024 సాధారణ ఎన్నికలు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. విధివిధానాలపై బీజేపీ అగ్రనేతలు చర్చలు జరపనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే 4 రాష్ట్రాల్లో బీజేపీ అధిష్ఠానం అధ్యక్ష మార్పులు చేసింది. ఇది ఇలా వుండగా భారత జాతీయాభివృద్ధి సమిష్టి కూటమి (ఇండియా) ప్రధానంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది.

బీజేపీపై వ్యతిరేకత వున్న పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలని యూపీఏ కూటమి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీని ఓడించేందుకు ప్రతిపక్షాలు ఒకే వేదికపైకి వచ్చాయి. అదే సమయంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే తన పరిధిని విస్తరించుకునే పనిలో బిజీగా వుంది. ఈ క్రమంలోనే ఎన్డీయే కు చెందిన 38 పార్టీల సమావేశం ప్రధానాంశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చరించుకుంటున్నారు.

# కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న



కొండగట్టు పుణ్యక్షేత్రం కరీంనగర్ జిల్లాకేంద్రం నుంచి 35 కి.మీ.ల దూరంలో ఉంది. వేములవాడ క్షేత్రానికి కేవలం 30 కి.మీల దూరంలో ఉంది. ప్రకృతి సిద్ధంగా వెలసిన పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరిస్తే పాపాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు. రోగగ్రస్థులు, సంతాన హీనులు అంజన్న సన్నిధిలో 41 రోజులు గడిపితే బాగవుతారని భక్తుల విశ్వాసం.

**క్షేత్రచరిత్ర/స్థలపురాణం:** దాదాపు ఐదు వందల ఏళ్ల క్రితం కొడిమ్యాల పరగణాలో నివసించే సింగం సంజీవుడు అనే పశువుల కాపరి కొండగట్టు గుట్టలో తన పశువులను మేపుతుండగా ఓ ఆవు తప్పిపోయింది. వెతికి వేసారిన సంజీవుడు చెట్టుకింద సేదతీరుతూ నిద్రలోకి జారుకోగా ఆంజనేయస్వామి కలలోకి వచ్చి కోరంద పొదల్లో వెలసిన తనకు ఎండ, వాన నుంచి రక్షణ కల్పించాలని సూచించి ఆవు జాడ చెప్పాడట. కళ్లు తెరచి చూడగా ఆవు కనిపించడంతో సంజీవుని ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. భక్తిభావంతో కోరంద ముళ్లపొదలను తొలగించి స్వామివారికి చిన్న ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతారు. నారసింహ వక్త్రంతో వెలసిన కొండగట్టు అంజన్న ఆలయానికి ఈశాన్యభాగంలోని గుహల్లో మునులు తపస్సు ఆచరించినట్లు ఆధారాలున్నాయి. శ్రీరాముడు సీతకోసం లంకకు వెళ్లే సమయంలో లక్ష్మణుడు మూర్ఛిల్లగా ఆంజనేయుడు సంజీవని పర్వతాన్ని తీసుకొని వస్తుండగా అందులోంచి ఓ ముక్కరాలిపడి కొండగట్టుగా ప్రసిద్ధి పొందిందని మరికొందరు పురాణగాథను చెబుతుంటారు. ఆలయానికి వెళ్లే దారిపక్కన సీతాదేవి రోదించినట్టు చెప్పే కన్నీటిగుంతలు భక్తులకు దర్శనమిస్తాయి. ఆలయంలో నిర్వహించే ప్రధాన పర్వదినాలు..

ఏటా చైత్ర పౌర్ణమిరోజు హనుమాన్ చిన్నజయంతి, వైశాఖ బహుళదశమినాడు వచ్చే పెద్ద హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి దీక్ష తీసుకున్న లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకుని ముడుపులు కట్టివెళ్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా మూడ్రోజులపాటు హెూమం నిర్వహిస్తారు. ఉగాది పండుగ రోజు స్వామివారి సన్నిధిలో పంచాంగ శ్రవణం జరుగుతుంది. చైత్ర శుద్ధనవమి రోజు శ్రీరావమనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం కన్నులపండువగా జరుగుతుంది. శ్రావణమాసంలో సప్తాహ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఏటా ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నెల రోజులపాటు తిరుప్పావై, గోదారంగనాయకుల కల్యాణం జరుగుతుంది. వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తరద్వారం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం గావిస్తారు.్నదీపావళి పర్వదినం సందర్భంగా సహస్ర దీపాలంకరణతో ఆలయాన్ని తీర్చిదిద్దుతారు. ఆలయ పవిత్రతతోపాటు లోక కల్యాణం నిమిత్తం ఏటా పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు.్న ప్రపంచ శాంతి. జగత్‌కల్యాణ సిద్ధికి ఏటా మూడు రోజులపాటు శ్రీ సుదర్శన మహాయాగం జరుపుతారు.

**ఆలయంలో నిర్వహించే పూజల సమయాలు**

ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ
- ఉదయం 4.30 నుంచి ఉదయం 5.45 గంటల వరకు శ్రీ స్వామివారి ఆరాధన
- ఉదయం 5.45 నుంచి 6 గంటల వరకు బాలబోగ నివేద మొదటి గంట
- ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు సూర్య దర్శనం
- ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు నిత్యహారతులు
- ఉదయం 9 నుంచి 11.30 వరకు శ్రీస్వామివారి అభిషేకం
- ఉదయం 11.30 నుంచి 12.30 వరకు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం
- మధ్యాహ్నం 12.30 గంటలకు రెండో గంట
- మధ్యాహ్నం 12.45 వరకు భజన తీర్థప్రసాదం
- మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు విరామం(మంగళ, శనివారాలు మినహా.. ఆలయ మూసివేత)
- మధ్యాహ్నం 3 గంటలకు 4.30 గంటల వరకు సూర్య దర్శనం
- మధ్యాహ్నం 4.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ స్వామి వారి ఆరాధన, మూడో గంట
- సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు నిత్యహారతులు
- రాత్రి 7 గంటల వరకు శ్రీ లక్ష్మీ అమ్మవారి కుంకుమార్చన
- రాత్రి 7.30 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా ఉత్సవం
- రాత్రి 8.15 గంటలకు భజన
- రాత్రి 8.30 గంటలకు కవట బంధనం
- మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు విరామం ఉంటుంది. రాత్రి 8 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

**దర్శన టికెట్ల సమాచారం :** అంజన్న అభిషేకం... టికెట్ ధర.. రూ.100
- మండపంలో నిర్వహించడానికి రూ. 250
- ప్రత్యేక దర్శనానికి రూ. 20
- సాధారణ ధర్మదర్శనం ఉచితం
- ప్రత్యేక దర్శనానికి రూ. 20
- అంతరాలయంలో త్వరిత దర్శనానికి రూ. 120, రూ.200
- గర్భగుడిలో ప్రత్యేక దర్శనానికి ఐదుగురు సభ్యులకు రూ. 316

**ప్రత్యేక పూజలు.. టికెట్ల వివరాలు:**
- ఉదయం అంజన్నకు అభిషేకం రూ. 100
- మహామండపంలో రూ. 250
- మహామండపంలో రూ. 250
- అమ్మవారికి కుంకుమపూజ రూ. 50
- సత్యనారాయణ వ్రతానికి రూ. 100
- సాయంత్రం వేంకటేశ్వరస్వామికి 'సేవా' టికెట్టు రూ. 150
- ఫోన్ లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే సదుపాయం లేదు.

గఆర్జిత సేవల టికెట్ల వివరాలను ఫోన్ లేదా ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయం లేదు.

- ఉపాలయాలు... పూజా కార్యక్రమాలు: ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి, అమ్మవారి ఉపాలయాలు ఉన్నాయి. వేంకటేశ్వర స్వామికి సేవా కార్యక్రమంలో పాల్గొనవచ్చు. అమ్మవారికి కుంకుమార్చన చేయవచ్చు. సాయంత్రం నిత్యహారతులు ఉంటాయి. ప్రధాన ఆలయానికి వెనుక వైపున బేతాళస్వామి, రామాలయాల్లో ఎలాంటి ప్రత్యేకపూజలు ఉండవు.

**వసతి సౌకర్యాలు :** కొండపై మూడు ప్రత్యేక గెస్ట్‌హౌస్‌లు ఉన్నాయి. వీటికి రోజుకు రూ. 250 అద్దె ఉంటుంది. మరో 30 గదుల వరకు భక్తులకు రోజువారీగా అద్దెకు ఇవ్వడానికి ధర్మసత్రాల గదులు లభిస్తాయి. వాటిలో కొన్నింటికి రూ. 50 చొప్పున, మరికొన్నింటికి రూ. 150 వరకు అద్దె ఉంటుంది. ఉచితంగా ఉండటానికి డార్మిటరీ రేకుల షేడ్లు ఉన్నాయి. గదుల గురించి వివరాలు తెలుసుకోవడానికి ఏఈవో ఫోన్ నెం. 98487 78154 కొండపై హరిత హెూటల్ ఉంది. ఎలాంటి కాటేజీలు లేవు.

**రవాణా సౌకర్యం:** హైదరాబాద్‌కు 160 కి.మీ.ల దూరంలో ఉన్న కొండగట్టుకు వెళ్లేందుకు హైదరాబాద్ ఎంజీబీఎస్, జేబీఎస్ నుంచి.. జగిత్యాలకు వెళ్లే బస్సులు ప్రతి 30 నిమిషాలకో బస్సు, కరీంనగర్ నుంచి ప్రతి 30 నిమిషాలకో బస్సు సర్వీసులను టీఎస్ ఆర్టీసీ నిర్వహిస్తోంది. అలాగే ప్రైవేటు క్యాబ్‌లు, ఆటోల సౌకర్యమూ ఉంది.

# ఎండిన పండ్లతో... మెండైన ఆరోగ్యం



డ్రైఫ్రూట్స్‌ను మనందరం చాలా ఇష్టంగా తింటుంటాం. ఈ ఎండిన పండ్లలో మనకు బాగా తెలిసినవి ఎండు ద్రాక్ష, ఎండు ఖర్జూర వంటివి కొన్నే. కానీ... ఇటీవల అలాంటి డ్రైఫ్రూట్ ఎన్నెన్నో మనకు అందుబాటులోకి వస్తున్నాయి. పైగా అవి ఎన్నెన్నో వ్యాధుల నివారణకూ తోడ్పడుతున్నందువల్ల వాటిపై ఆసక్తి కూడా బాగా పెరిగింది. ఇటీవల వాటి లభ్యత కూడా బాగానే పెరిగింది. కొన్ని ఎండు పండ్లు... ఎన్నో వ్యాధుల నివారణతో బాగా మన ఆరోగ్య పరిరక్షణలో, వాటితో ఒనగూరే ప్రయోజనాలపై అవగాహన కలిగించుకునేందుకు తోడ్పడేదే ఈ కథనం. సాధారణంగా ఆరోగ్యాన్ని కలిగించేవి కాస్తంత చేదుగానో, ఘాటుగానో, వగరుగానో ఉంటాయి. వాటిని తినడానికి మనం ఒకింత ఇబ్బంది పడుతుంటాం కూడా. కానీ ఎండిన పండ్లు మంచి రుచిగా ఉంటాయి కాబట్టి ఇష్టంగానే మనం వీటిని తింటుంటాం. అలా ఇష్టంతో, మంచి రుచితో కొన్ని జబ్బులను నివారించుకునే మార్గాలను చూద్దాం. రక్తహీనత తగ్గించే ఎండు ఖర్జూర: సాధారణంగా మహిళలందరిలోనూ రక్తహీనత కనిపిస్తుంటుంది. ప్రతినెలా



అయ్యే రుతుస్రావం వల్ల ఈ కండిషన్ ఉంటుంది. రక్తహీనతను నివారించే మంచి మార్గాల్లో ఎండు ఖర్జూరం ఒకటి. బాగా నీరసంగా ఉండేవారికి సైతం ఎండు ఖర్జూర మంచి ఉపయోగకారి. చాలాసేపు ఏమీ తినకుండా ఉండి, దేహంలో చక్కెర పాళ్లు తగ్గి, నీరసంగా ఉన్నవారిలో ఆ నిస్సత్తువను తక్షణం తగ్గించేందుకు ఎండు ఖర్జూరాలు తోడ్పడతాయి. వీటిలో ఉండే చక్కెర వల్ల కేవలం ఒకటి రెండు ఎండు ఖర్జూరాలతోనే అన్నం తిన్నంత ఫలితం ఉంటుంది. అలాగే ఎండిన అత్తిపండ్లు (డ్రై%--% ఫిగ్స్) తినడం వల్ల దీనిలోని ఐరన్, విటమిన్%--%సి వల్ల



రక్తహీనత తగ్గడంతోపాటు వ్యాధినిరోధక శక్తి కూడా పెంపొందుతుంది. రక్తహీనత నివారణకు మాంసాహారం... ముఖ్యంగా మాంసాహారాల్లోనూ కాలేయం బాగా తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తారు. అయితే కఠినంగా శాకాహార నియమాలు పాటించేవారికి ఇది ఒకింత ఇబ్బంది కలిగించే పరిష్కారం. అలాంటివారందరూ ఎండిన ఫిగ్స్‌పై ఆధారపడవచ్చు. రక్తహీనతతో బాధపడేవారిలో మాంసాహారంలోని కాలేయం వంటివి తీసుకుంటే ఎలాంటి ఫలితాలు ఒనగూరుతాయో... ఎండిన ఫిగ్స్‌తోనూ అవే ప్రయోజనాలు చేకూరతాయి. అధిక రక్తపోటు నివారణకు ఎండు ఆప్రికాట్: సాధారణంగా హైబీపీతో బాధపడేవారికి అరటిపండ్లు తినమని డాక్టర్లు సూచిస్తుంటారు. అరటిపండులో పుష్కలంగా ఉండే పొటాషియమ్ రక్తపోటును నివారిస్తుంది/నియంత్రిస్తుంది. అందుకే ఆ సూచన చేస్తుంటారు. అయితే ఒక అరటి పండులో కంటే ఒక ఎండిన ఏప్రికాట్‌లో మూడు రెట్లకు మించి కాస్తంత ఎక్కువగానే పొటాషియమ్ ఉంటుంది. దాంతో హైబీపీ బాగా తగ్గుతుంది. అట్లాంటాలోని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అనే సంస్థ నిర్వహించిన అధ్యయనంలో పొటాషియమ్ ఎక్కువగా తీసుకోవడం అన్నది హైబీపీ నియంత్రిస్తుందని తేలింది. (దీనికి భిన్నంగా సోడియమ్ అన్నది రక్తపోటును పెంచుతుందన్న విషయం తెలిసిందే. అందుకే రక్తపోటు పెరిగే ప్రమాదం ఉన్నందున ఉప్పు ఎక్కువగా తీసుకోవద్దంటూ డాక్టర్లు సూచిస్తుంటారు కూడా). అందుకే హైబీపీ నియంత్రణకు ఎండిన ఏప్రికాట్ మంచి రుచికరమైన మార్గం. ఆస్టియోపోరోసిస్‌ను నివారించే రెయిసిన్స్ : ఇటీవల రకరకాల రెయిసిన్స్ (కిస్‌మిస్ లాంటివే అయినా బాగా ఎండిన మరో రకం ద్రాక్ష) మెనోపాజ్‌కు చెరుకున్న మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపించే ఆస్టియోపోరోసిస్‌ను నివారిస్తాయి. వాళ్ల ఎముకలను పటిష్టం చేస్తాయి. సాధారణంగా మహిళలందరిలోనూ ఒక వయసు దాటాక ఎముకల సాంద్రత తగ్గుతుంది. (ఈ పరిణామం అందరిలోనూ కనిపించినా... మెనోపాజ్ దాటాక మహిళల్లో మరింత ఎక్కువ. అందుకే ఎముకలను పెళుసుబార్చి తేలిగ్గా విరిగేలా చేసే ఆస్టియోపోరోసిస్ వాళ్లలోనే ఎక్కువ). సాధారణంగా పాలు, పాల ఉత్పాదనల్లో కాల్షియమ్ ఎక్కువ. అందుకే పెరుగులో కొన్ని రెయిసిన్స్ ముక్కలతో పాటు మన దగ్గర ఇటీవలే లభ్యత పెరిగిన 'పెకాన్స్' వంటి ఎండుఫలాలను కలిపి తీసుకుంటే మరింత మంచి ప్రయోజనం కనిపిస్తుంది. మలబద్ధకాన్ని నివారించే ప్రూన్స్: ఈ ప్రూన్స్ కూడా కిస్‌మిస్, రెయిజిన్స్ లాంటి మరో రకం ఎండు ద్రాక్ష. కాకపోతే అవి నల్లటి



రంగులో కిస్‌మిస్, రెయిజిన్స్ కంటే పెద్దవిగా ఉంటాయి. మనలో చాలామంది మలబద్ధకంతో బాధపడుతూ ఉంటారు. ఈ సమస్యను అధిగమించడం కోసం అనేక మార్గాలు అవలంబిస్తూ ఉంటారు. కానీ వాటన్నిటికంటే రుచుకరమైనదీ, తేలికైన మార్గం ప్రూన్స్ తినడం. రోజూ అరడజను ప్రూన్స్ తినడం వల్ల మలవిసర్జన సాఫీగా జరుగుతుందని అనేక పరిశీలనల్లో తేలింది. ప్రూన్స్‌లో ఉండే సార్బిటాల్ అనే పోషక పదార్థం మలాన్ని మృదువుగా చేసి అది తేలిగ్గా విసర్జితమయ్యేలా తోడ్పడతుంది. కాబట్టి మలబద్ధకం ఉన్నవారు ఈ రుచికరమైన మార్గాన్ని ఎంచుకుని ప్రయోజనం పొందవచ్చు. గౌట్‌ను నివారించే ఎండు చెర్రీలు: ఎండు చెర్రీలలో యాంథోసయనిన్ అనే పోషకం ఉంటుంది. ఇది ఎముకల్లో మంట, నొప్పి, ఇన్‌ఫ్లమేషన్‌ను సమర్థంగా తగ్గిస్తుంది. అందుకే ఎముకల్లో తీవ్రమైన నొప్పి కలిగించే గౌట్, ఆర్థరైటిస్ వంటి సమస్యలతో బాధపడేవారు ఎండు చెర్రీలను తింటే మంచి ఉపశమనం లభిస్తుంది. కొద్దిరోజుల కిందట యూఎస్ లోని మిషిగన్ యూనివర్సిటీలో నిర్వహించిన ఒక అధ్యయనంలో ఎండు చెర్రీ పండ్లు తినేవారిలో ఎముకల్లో మంట, నొప్పి, ఇన్‌ఫ్లమేషన్ సగానికి సగం తగ్గుతాయని తేలింది.

# ఎమ్మెల్యే వనమా ప్రతి అడుగు ప్రజల కోసమే : బొమ్మిడి శ్రీకాంత్

### వాడవాడకు కేసీఆర్ సంక్షేమ ఫలాలు

### - ఇంటింటికి వనమా అభివృద్ధి నినాదం



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం ఎమ్మెల్యే ఆదేశాలతో వాడవాడకు కేసిఆర్ సంక్షేమ పథకాలు పేరుతో బిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల జనరల్ సెక్రటరీ బొమ్మిడి శ్రీకాంత్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నియోజకవర్గానికి చేసిన, ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా బొమ్మిడి శ్రీకాంత్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్ అనుక్షణం పేదల సంక్షేమం కోసం పరితపిస్తున్నారన్నారు. ఇదే క్రమంలో కొత్తగూడెం నియోజకవర్గంలో కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకం అందని గడప లేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సిఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయానీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా పాలనలో వారు అందిస్తున్న సంక్షేమ పథకాలతో తాము సుఖ సంతోషాలతో జీవిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం కాలకాలం వర్ధిలాలనీ కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా ఉండటం మా అదృష్టమని చేబుతూ ప్రజలు బొమ్మిడి శ్రీకాంత్ కు అపాయ్యంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొమ్మిడి శ్రీకాంత్ మాట్లాడుతు రాజకీయాలు చేస్తే రాజకీయలు అవుతారు కానీ సేవ చేస్తేనే నాయకుడు నిజమైన అవుతాడని ఇలాంటి అరుదైన నాయకుల్లో ఈతరం నాయకుడు మన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అని, ఆయన వేసె ప్రతి అడుగు కొత్తగూడెం ప్రజల కోసమే ఆయన ధ్యాసంతా ప్రజా సంక్షేమం కోసమేనన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజల కోసమే తమ జీవితాన్ని అంకితం చేసిన ఎమ్మెల్యే వనమా ను మళ్ళీ గెలిపించి కొత్తగూడెం నియోజకవర్గ రూపురేఖలు మార్చాలని అన్నారు. వనమా ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకుసేవ చేయడమే పరమావధిగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను అప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమాభివృద్ధి ఫలాలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ ఏమైన సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కారం చేస్తున్నారని శ్రీకాంత్ అన్నారు. ఆయన బాటలో అడుగులు వేసేందుకు తాను కూడ వాడవాడకు కేసీఆర్ సంక్షేమ ఫలాలు ఇంటింటికి వనమా అభివృద్ధి నినాదం కార్యక్రమాన్ని చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలను పలకరించి ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి గురించి తెలిపారు.





### ప్రతి ఇంట్లో చిరునవ్వులు నిండాలి

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందమే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే పాలన సాగిస్తున్నారని, నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమాభివృద్ధి ఫలాలను ప్రజలను అడిగి తెలుస్కుంటూ పోరాడి సాధించుకున్న తెలంగాణను దోచుకునేందుకు గోతి కాడ గుంట నక్కల కొందరు నాయకులు కాచుకుని కూర్చున్నారని అన్నం పెట్టిన ఇంటికే కన్నం వేసినట్టు నమ్ముకున్న వారిని నట్టేట్లో ముంచిన వాళ్ళు ముఖానికి రంగులు వేసుకొని కొత్త కండువాలతో నియోజకవర్గంలో పాగా వేసేందుకు రంగంలోకి దిగుతున్నారని వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాల కాలంగా ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పరిపాలన చేస్తున్న ఎమ్మెల్యే వనమా నిత్యం 16 గంటలు ప్రజాక్షేత్రంలో లోనే ఉంటూ ప్రజా సేవ చేస్తున్నారన్నారు. కొన్ని దశాబ్దాల కొత్తగూడెం ప్రజల అకాంక్ష అయిన మెడికల్ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులులతో మంత్రివర్యులు కేటీఆర్, హరీష్ రావు సహకారంతో పాల్వంచ పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేయించి ప్రజల ఆరోగ్యాలకు రక్షణగా నిలిచిన ఘనత ఎమ్మెల్యే వనమా దేనని అన్నారు. నియోజకవర్గంలో ఏ ఇంటికి వేళ్లినా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాలనలో తామంతా సుఖసంతోషాలతో జీవిస్తున్నట్టు ప్రజలు చెబుతున్నారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను వనమా ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి అధిక మొత్తంలో నిధులు కేటాయించారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజల సేవకే తన జీవితం అంకితం చేసిన ఎమ్మెల్యే వనమా గెలుపు కోసం ప్రజలంతా అండగా ఉండాలనీ కోరారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుందన్న మాట ఒక బూటకం

### రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటగా రైతులకు 24 గంటల కరెంటు, 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తుంది.



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) అంతర్గాం మండల0 ఆకనపల్లి గ్రామం వద్ద గల సబ్‌స్టేషన్ లో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లాక్ బుక్ ని చెక్ చేసి అసలు 24 గంటల కరెంటు రావడం లేదని గంట గంటకు కరెంట్ కట్ అవుతుందని రికార్డు చెప్తుందని, మా టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సామాన్య రైతులకు ఉన్న భూమి మూడు నుంచి ఐదు ఎకరాలే ఎకరా భూమి సాగుకు గంట చొప్పున నిజానికి మహా ఎక్కువ ల ఎక్కువ లో5 నుండి 8 గంటల కరెంట్ పుష్కలంగా సరిపోతుంది తెలంగాణ రాష్ట్రంలో 90% సన్న కారు రైతులే అంటే 3 నుండి 5 ఎకరాలున్న రైతులు ఎక్కువ, బడా బాబుల 100 ,1000 ఎకరాలకు పంట సాకుకు నీళ్లు అందించడం కోసమా 24 గంటల కరెంటు గత ప్రభుత్వాల్లో 75 పైసల నుండి 1.50 పైసల యూనిట్ కరెంట్ బిల్లు. మరి మీరు ఇప్పుడు 12 రూ మించి పెరగడం దోచుకోవడం కదా కరెంటు ఉత్పత్తి సరఫరా కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్న సొమ్ము వేలకోట్ల రూపాయలు పరిశ్రమలు, ప్రైవేటు రంగ సంస్థల పేరున కరెంటు సరఫరాల దోపిడి జరుగుతుందని ప్రభుత్వ రంగ స్థలాలలో విచ్చలవిడిగా కరెంటు వాడకం దుర్వినియోగం రైతులపై ప్రభుత్వానికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే సన్నకారుల రైతుల లెక్క తేల్చండి 9 1/2 సం" ప్రభుత్వ కాలంలో కరెంటు ఉత్పత్తి సరఫరా , బిల్లుల ఆదాయాలపై శ్వేత పత్రం విడుదల చేయండి అని డిమాండ్ చేసే, బిఆర్ఎస్ పార్టీ వీడియోను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసింది,రైతులపై నిజమైన ప్రేమ ఉంటే బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర మీది కాదా గతంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది, రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలి, రాబోయే రోజుల్లోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటల కరెంటు, 2 రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుంది అని చెప్పారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మోక' ఆగస్టు12 న చలో హైదరాబాద్

### టీఎస్ సిపిఎస్ ఇయు రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ



మంథని( ప్రశ్న న్యూస్) పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఆగస్టు 12 న హైదరాబాద్ లో చేపట్టే ఆఖరి మోక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ పిలుపునిచ్చారు. పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర శనివారం మంథని పట్టణంకు చేరుకోగా సిపిఎస్ ఉద్యోగులు భారీగా తరలివచ్చి రాష్ట్ర శాఖకు స్వాగతం పలికారు. పాత పెట్రోల్ పంప్ నుండి ర్యాలీగా బయలుదేరిన సిపిఎస్ ఉద్యోగులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రసంగించారు....రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయుల సంఖ్య నేడు రెండు లక్షలకు చేరిందని వారందరూ ముక్తకంఠంతో సిపిఎస్ రద్దు కోరుతున్నారని తెలియజేశారు.




గతంలో టీఎస్ సీపీఎస్సీ ఆధ్వర్యంలో శంఖారావం, జన జాతర, అయుత ధర్మదీక్ష వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఫలితంగా సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యూటీ సౌకర్యము మరియు ఫ్యామిలీ పెన్షన్స్ సౌకర్యాలని సాధించడం జరిగింది. వాటిలో భాగంగా నేడు అభి నహి తో కబీ నహి అంటూ పెన్షన్ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ను గద్వాల జోగులాంబ అమ్మవారి సన్నిధి నుండి ప్రారంభించామన్నారు. ఈనెల 31 వరకు 33 జిల్లాల్లో సందర్శించి యాదాద్రిలో ముగుస్తుంది. ఇట్టి యాత్రకు ప్రతి కేంద్రంలోనూ ఉద్యోగ ఉపాధ్యాయులు వారి కుటుంబాలతో సహా పాల్గొని విజయవంతం చేస్తున్నారని తెలియజేశారు. గతంలో గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేసిన కేసీఆర్ ప్రభుత్వమే, నేడు ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన ఈ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజస్థాన్ , చత్తీస్గఢ్, పంజాబ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి దక్షిణ భారతంలో ఓపిఎస్ విధానాన్ని అమలు చేసిన మొదటి ముఖ్యమంత్రిగా నిలవాలని కోరారు. ఇందు కొరకు ఆగస్ట్ 12 న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామన్నారు. సీపీయస్ ఉద్యోగ,ఉపాధ్యాయులే కాకుండా ఓపియస్ ఉద్యోగ,ఉపాధ్యాయులు మొత్తం 3లక్షల 30 వేల ఉద్యోగ,ఉపాధ్యాయులు తమ కుటుంబ సభ్యులతో చలో హైదరాబాద్ కు తరలి రావాలన్నారు. అదేవిధంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నుండి పీఎఫ్ ఆర్డీఏకి చేరిన 9 లక్షల కోట్ల రూపాయలను వెంటనే ఉద్యోగులకు,రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అక్టోబర్ 1న రామ్ లీలా మైదానంలో 25 లక్షల మంది ఉద్యోగులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి %జు% నరేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంపాల అజయ్ , జిల్లా కోశాధికారి బొజ్జ విజయ్ కుమార్, రాష్ట్ర సహాధ్యక్షులు సదాశివ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహరం సుధాకర్, దొంతుల కుమార్, రాష్ట్ర కార్యదర్శి కుల్ల రాజేందర్, ప్రచార కార్యదర్శి జినుకల వెంకటేష్, ఒల్లె శ్రీనివాస్, మెండే సంపత్ కుమార్, మ్యాన పవన్, మల్లికార్జున్, రోషన్, టీజీవో అధ్యక్షులు రవీందర్, పిఆర్టియు టీస్ జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, ఎస్టియు టీఎస్ రాష్ట్ర కార్యదర్శి సహేందర్, ఎంపీడీవో రమేష్, టిపిటిఎఫ్ అధ్యక్షులు పోచయ్య , టి ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి కిషోర్, 4వ తరగతి ఎంప్లాయిస్ అసోసియేషన్ నూకల శంకర్ వివిధ సంఘాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముస్లీంలకు హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి

### ముస్లీంలను మభ్యపెట్టేందుకు కొత్త పథకాలు

### మైనారిటీ నాయకుల డిమాండ్




పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) ముస్లీంలను ఫకీరులంటూ సంబోదించి అవమానించిన రాష్ట్ర మంత్రి హరీష్ రావు వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, మొహమ్మద్ అస్లం పర్వేజ్ లు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తుండటంతో బీఆర్ఎస్ నాయకులు ముస్లీంలను మభ్యపెట్టేందుకు కొత్త పథకాలు తెస్తున్నారని ఆరోపించారు. 12శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి తొమ్మిదేళ్ళు గడిచినా ముస్లీంల రిజర్వేషన్లపట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అంటిముట్టనట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మైనార్టీలకు కుట్టుమిషన్ల ఆశ చూపి మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలో శాదీఖాన, కమ్యూనిటీహాల్ పనులు నత్తనడుకగా సాగుతున్నాయని ఆరోపించారు. స్మశానవాటిక కోసం రెండెకరాలు భూని కేటాయిస్తామని మజీదులో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దాసరి కేవలం ఎకరం మాత్రమే కేటాయించారని, దైవ సన్నిదిలో చేసిన వాగ్దానాన్ని ఎమ్మెల్యే దాసరి విస్మరించారని ఆరోపించారు. పట్టణలంలో 6వేల మంది ముస్లీంలు లోన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే 12లక్షలు మాత్రమే నిధులు మంజూరు చేసి మిగితా ముస్లీంల సంక్షేమాన్ని గాలికొదిలేశారని మండిపడ్డారు. పలు కార్యక్రమాల్లో మైనారిటీ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వకుండా వారి రాజకీయ ఎదుగలను అనిచివేస్తున్నారని విమర్శించారు. ముస్లీం ప్రజాప్రతినిదులపై చూపుతున్న వివక్షపై నిలదీస్తామని హెచ్చరించారు. ముస్లీంలను ఓటు బ్యాంకు కోసమే తప్ప వారి సంక్షేమంపట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. ఆర్థికంగా,రాజకీయంగా అన్ని రంగాల్లో ముస్లీంలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ముస్లీంలపట్ల సవతి ప్రేమ చూపుతున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అబ్దుల్ సర్వర్ పాషా, ఎండీ.మసూద్, గులాం ఖాజా పాషా, మొహమ్మద్ మెరాజ్, నదీం, అబ్దుల్ హకీం, జీషానుద్దిన్, హుస్సేన్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# అడవుల నుంచి జింకలు

**మెదక్ :** విస్తారంగా వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో అడవుల నుండి జింకలు బయటకు వచ్చి చూపరులకు కనువిందు చేస్తున్నాయి..ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నారాయణఖేడ్ నియోజకవర్గం మనుర్ మండలం మైకోడ్ గ్రామ శివారులో సుమారు 100 కి పైగా జింకలు బయటకు వచ్చి గుంపులు,గుంపులుగా పచ్చిక బయిల మీద కనువిందు చేస్తున్నాయి.. వర్షాలు కురవడంతో పచ్చటి చెట్ల మధ్య జింకలు గుంపులు గుంపులుగా,చెంగు,చెంగు మంటూ గంతులు వేస్తున్నాయి..పక్కనే పంట పొలాల్లో పని చేస్తున్న రైతులు హుషారుగా తిరుగుతున్న జింకల గుంపులని తమ సెల్ ఫోన్లో చిత్రికరరించారు.చాలా రోజుల తర్వాత జింకలు ఇలా పచ్చిక బయళ్ల మధ్య చేస్తున్న విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి

# రోడ్డుపై వరినాట్లు వేసి వెరైటీ నిరసన..

**నల్లగొండ :** తమ సమస్యల పరిష్కారానికి అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తాం.. విజ్ఞప్తి చేస్తాం.. అయినా పరిష్కారం కాకపోతే ధర్నాలు వంటి ఆందోళనలు చేస్తాం. అవసరమైతే నిరసన కూడా వ్యక్తం చేస్తాం. నిరసనలలో కూడా వెరైటీ, సీజన్ నిరసనలు కూడా ఉంటాయి.. తమ ఊర్లోని అంతర్గత రోడ్లు మరమ్మత్తులు చేయాలంటూ గ్రామస్తులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అదెలాంటి నిరసన అంటే.. అనేక గ్రామాల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉండి చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయి. నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అంతర్గత రోడ్లు దారుణంగా తయారయ్యాయి.అంతర్గత రోడ్ల బురదమయం కావడంతో స్థానికులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. తమ గ్రామ అంతర్గత రోడ్లను మరమ్మత్తు చేయాలంటూ నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం జంగాల వారి గూడెం వాసులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో 1500 జనాభా ఉంది. తమ గ్రామ అంతర్గత రోడ్లను మరమ్మతులు చేయాలంటూ స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వరకు వినతి పత్రాలు విజ్ఞప్తులు చేశారు. అయినా ఎవరు స్పందించలేదు.దీంతో వర్షాకాలంలో అంతర్గత రోడ్లతో పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ గ్రామస్తులు వెరైటీగా నిరసన వ్యక్తం చేశారు. వర్షాకాలం సీజన్‌కు అనుగుణంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. వర్షంలోనూ తడుస్తూ రోడ్లపై గ్రామస్తులు వరినాట్లు వేశారు. అంతర్గత రోడ్లను బాగు చేయాలని కోరారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార సరకుల పంపిణి



రాజేంద్రనగర్ (ప్రశ్నాన్యూస్) పేదక్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార సరకుల ఫంపిణి చేయడం భాధ్యతగా భావించి దాతలు ముందుకు రావాలని రాజేంద్రనగర్ టీబీ యూనిట్ సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్ వైజర్ మహ్మద్ రహీం పిలుపునిచ్చారు. 24 వ నిక్షయ్ దివస్ కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో మహ్మద్.రహీం ఆద్వర్యంలో 10 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహర సరకుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతు, రంగారెడ్డి జిల్లా క్షయ విభాగం ప్రోగ్రాం అధికారి డాక్టర్. అరుణకుమారి ఆధ్యర్యంలో విజయవంతంగా ముందుకు సాగుచున్న క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై క్షయ వ్యాధిని అంత మొందించేందుకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, భారీ వర్షాల వల్ల ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, దగ్గు జ్వరాలతో భాధపడే వారు ఆలస్యం చేయక వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి వైద్యాధికారుల సూచనల మేరకు వ్యాధినిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు తీవ్రంగా ప్రభలే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు క్షయ లక్షణాలు ఇంచుమించు ఒకే విధంగా ఉంటాయని, ఏ అనారోగ్య సమస్య తలెత్తినను వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి.ఎస్ నరేష్, ఎచ్ వి మధుబాబు, శ్రీను తదితరులు పాల్గోన్నారు.

# కాలి నడకన నడిచి పరిశీలించిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) పారిశుద్ధ్య పనులు గ్రామాలలో పకడ్బందీగా చేపట్టాలని, నీటి ప్రవాహాల్లో ఆటంకం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శనివారం రామగుండం మండలం న్యూ పోరట్ పల్లి, మేడిపల్లి ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గత సంవత్సరం కాల్వ బ్యాక్ వాటర్ కారణంగా నీట మునిగిన ప్రాంతాలను కాలి నడకన పరిశీలించారు. గత ఏడాది బ్యాక్ వాటర్ తో న్యూ పోరట్ పల్లి మేడిపల్లి ప్రాంతాలు నీటమునిగాయని, ప్రస్తుతం అధికారులు అప్రమత్తంగా ఉండాలని న్యూ పోరట్ పల్లి నుంచి మేడిపల్లి రైతు వేదిక వరకు దాదాపు 2 కిలోమీటర్ లు నడిచి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, పిచ్చి మొక్కలను, చెత్తను వెంటనే తొలగించాలని, వారం రోజులలో మరోసారి పర్యటించడం జరుగుతుందని, అప్పటిలోగా పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పర్యటనలో మున్సిపల్ శాఖ ఈఈ హాజరు కాకపోవడం, అందుబాటులో లేకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో మునిసిపల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు ఎప్పటి కప్పుడు తీసుకోవాలని, నీటి ప్రవాహానికి ఆటంకాలు రావద్దని, నీరు నిల్వ ఉండకుండా సజావుగా వెళ్లే విధంగా అవసరమైన చర్యలు ఎప్పటి కప్పుడు తీసుకోవాలని భారీ వర్షాల నేపథ్యంలో గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులతో ప్రజలు సహకరించాలని, ఇంటి వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మార్కండేయ కాలనీలో దళిత బంధు పథకం క్రింద ఏర్పాటు చేసిన మద్రాస్ కాఫీ సెంటర్ యూనిట్ ను కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ జాహేద్ పాషా, కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కల్తీ మద్యంపై తొలి పీడీ యాక్ట్ నమోదు

- జార్ఖడ్‌కు చెందిన రాజారామ్ సింగ్ అరెస్ట్
- 330 బాటిళ్లను సీజ్ చేసినట్లు ప్రకటించిన శ్రీనివాస్ గౌడ్
- కల్తీ మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



(వెంపటి విజయ్ కుమార్-ప్రశ్న న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోనే కల్తీ మద్యంపై మొట్టమొదటి పీడీ యాక్ట్ నమోదైంది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. జార?ండ్‌కు చెందిన రాజారామ్ సింగ్ హర్యానా నుంచి తరలించిన 330 బాటిళ్లను సీజ్ చేసినట్లు వెల్లడించారు. సదరు మద్యాన్ని ల్యాబ్‌లో మెడికల్ ఎగ్జామినేషన్ చేయగా అది నకిలీగా తేలిందన్నారు. దీంతో రాజారామ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

### రవాణా యజమానులపైనా కేసులు పెడతాం : శ్రీనివాస్ గౌడ్

ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి కల్తీ మద్యం తీసుకొచ్చి హైదరాబాద్‌లో విదేశీ మద్యం పేరుతో లెబెల్స్ వేసి అక్రమంగా విక్రయిస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు ఎవరు చేసినా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా అలాంటి కల్తీ మద్యాన్ని తరలించే రవాణా యజమానులపైనా చర్యలు చేపడతామన్నారు.

### కల్తీ మద్యంతో ప్రజలకు అనారోగ్యం

నకిలీ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆయన చెప్పారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పెంచుతామని, చెక్‌పోస్ట్‌లను మరింత పటిష్టం చేస్తామన్నారు. నకిలీ మద్యం సరఫరా చేసే వారిపై ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని కోరారు.

### జైలు శిక్ష 5 నుంచి 7 ఏళ్లకు పెంపుదలకు ఆదేశాలు

తెలంగాణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ చట్టం 1968 సెక్షన్ ప్రకారం పర్మిషన్ లేకుండా తెలంగాణలోకి వేరే రాష్ట్రాల మద్యం ఎంత చిన్న పరిమాణం తెచ్చినా శిక్షార్హమైన నేరమని మంత్రి చెప్పారు. అందుకు సెక్షన్ 34 (1) ప్రకారం రూ.లక్ష జరిమానాతో పాటు 5 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అబ్కారీ శాఖ అధికారులను ఆదేశించారు.
మద్యం ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా చేసే వ్యక్తులపై విధించే శిక్షను ప్రస్తుతం 5 నుంచి 7 ఏళ్లకు పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు.

## సింహాచలంలో హీరో సాయి ధరమ్ తేజా

**సింహాచలం** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారిని హీరో సాయిధరమ్ తేజ శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు . కప్పస్తంభం ఆలింగనము తరువాత వేద ఆశీర్వాదా వచనముతో పాటు సాంప్రాయబద్ధంగా స్వామివారి ప్రసాదము హీరో సాయి ధరమ్ తేజ్ కు అందజేశారు.

## వాలంటీర్లపై విపక్షాల దుష్ప్రచారం

**అనకాపల్లి** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేయటానికి జనం తహతహలాడుతున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు . వైసిపి అనకాపల్లి జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక పెంటకోట కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గ్రామ స్థాయిలోనే పాలన అందిస్తున్న ప్రభుత్వం మనది అని ఆయన అన్నారు. గ్రామ వాలంటీర్ల వ్యవస్థ అత్యంత పటిష్టంగా పనిచేస్తుంటే, ప్రతిపక్షాలు వారిపై దుష్ప్రచారం చేస్తున్నాయని సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతోందని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడానికి వారికి నోరు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కోటి 50 లక్షల మందికి ఒక పైసా లంచం తీసుకోకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని సుబ్బారెడ్డి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎంతమంది కలిసి వచ్చిన వైసీపీకి నష్టం లేదని "మనం ప్రజలను నమ్ముకున్నాం.. మన మీద ప్రజలకు నమ్మకం ఉంది. మనమే గెలుస్తాం" అని సుబ్బారెడ్డి కార్యకర్తలను ఉత్తేజపరిచారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గతంలో కన్నా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు నిర్వహించి, అవసరమైతే కార్యకర్తలు, నాయకులతో వ్యక్తిగతంగా కూడా మాట్లాడతానని సుబ్బారెడ్డి చెప్పారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అనకాపల్లి జిల్లా వైసిపి ప్రెసిడెంట్ బొడ్డేడ ప్రసాద్ , ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యేలు, ప్రతినిధులు పాల్గొన్నారు

## పోలవరానికి శనిగా మారిన జగన్

**పాలకొల్లు** పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అని,పోలవరం ప్రాజెక్టుకు జగన్ ఓ శనిలా మారాడంటూ పాల కొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయు డు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గోదావరిపై ధవళేశ్వరం తప్ప మరోటి లేకపోవడంపై కాటన్ దొర మనుమరా లు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు.సీ ఎం జగన్ కు 21 ప్రశ్నలు సంధిస్తున్నా, వాటికి సమాధానం చెప్పాలని,విధ్వం సపు ముఖ్యమంత్రిగా గుర్తు తెచ్చుకు న్నాడని,టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 డిసెంబర్ కు పూర్తి అయ్యేదని,జగన్ సీఎం అవ్వడంతో 2030 నాటికి కూడా పూర్తయ్యేలా లేదని అన్నారు.దీనికి జగన్ రివర్స్ టెండరింగ్ విధానం కారణమని,అక్కడ పనిచేసే ఏజెన్సీలను రద్దుచేసి, అను భవం లేనివారిని నియమించారని,ఫ్లడ్ మేనేజ్మెంట్ లేకపోవడం వల్ల డయా ఫ్రమ్ వాల్ దెబ్బతిందని అన్నారు.

## అన్నమయ్య జిల్లాలో తీవ్ర విషాదం..

- వారసత్వంగా వచ్చిన ఆస్తిని లాక్కోవడానికి ప్రయత్నం..
- మనస్థాపం చెంది యువరైతు చెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణం..

**అన్నమయ్య** తంబళ్లపల్లి నియోజకవర్గంలోని బి కొత్తకోట మండలం నాయిని బావి పంచాయితీ గుట్టపాలెంకు చెందిన యువరైతు తిప్ప తాత గారి మంజునాథరెడ్డి 40 తండ్రి వెంకటరమణారెడ్డి పేరున ఉన్న భూమిని అదే మండలం పత్రపల్లికి చెందిన గంగులప్ప చూపుడు ఆయకం రాయించుకుని, ఆ భూమిని కాజేయడంతో వేరే మార్గంలేక బాధితుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన యువ రైతు మంజునాథరెడ్డి కోర్టును ఆశ్రాయించాడని తెలిసింది.ఈ కేసు కోర్టులో ఉండగా భూమిలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం ఇటీవల ప్రయత్నం చేసిన మంజునాథ రెడ్డి పై అపోజిట్ గంగులప్ప వాళ్ళు బి. కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించి నోటీసులు పంపినట్లు సమాచారం.దీంతో మనస్థాపం చెందిన బాధితుడు మంజునాథ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న చింత చెట్టుకు శనివారం ఉరి వేసుకుని బలవన్మరణం చెందిన విషాదకర సంఘటన వెలుగులోకి వచ్చింది.మంజునాథ రెడ్డి మృతదేహం చెట్టుకు వేలాడుతుండ డాన్ని స్థానికులు గుర్తించి సమాచారం తెలియజేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఒకే రోజు ఆరుగురు మృతి

- అనారోగ్యంతోనే మరణించారని వైద్యుల వివరణ

**నెల్లూరు** నెల్లూరు జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని ఏమర్జెన్సీ వార్డులో ఒకేరోజు ఆరుగురు మృతి చెందారన్న వార్త కలకలం రేపింది. నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విషాదం. నెల్లూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఎంఐసియూ వార్డ్ లో ఒకే రోజు ఆరుగురు మృతి చెందడం సంచలనంగా మారింది. ఎమర్జెన్సి వార్డులోని రొగులకు ఆక్సిజన్ అందక చనిపోయారనే వార్త పట్టణంలో దవానంలా వ్యాపించింది. అయితే ఆసుపత్రి వైద్యులు మాత్రం ఆక్సిజన్ సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేదని ప్రకటించారు. వారంతా అనారోగ్య కారణంగా ఒకే రోజు వేరువేరు? సమయాల్లో మృతి చెందారని ఆసుపత్రి వైద్యుల పేర్కొన్నారు. నిన్న దాదాపు రెండు గంటలపాటు ప్రభుత్వ హాస్పిటల్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.. అదే రోజు ఒకే సమయంలో ఆరుగురు రోగులు చనిపోయారని వార్త బయటకు వచ్చింది.. ఇదంతా వెలుగులోకి రాకుండా ఆస్పత్రి వర్గాలు గోప్యంగా ఉంచారని స్ప్రెడ్ అయింది.
ఒక్కరోజు ఆలస్యంగా విషయం బయటకు రావడంతో మీడియా ఆస్పత్రికి వెళ్ళింది.. ఒకేరోజు ఆరుగురు చనిపోవడం మాములు విషయం కాదు.. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులను అడగగా సూపరింటెండెంట్ సిద్దా నాయక్ వివరణ ఇచ్చారు.. కరెంట్ సరఫరా లేకపోవడంతో మృతి అన్న విషయాన్ని ఖండించారు.. అసలు కరెంటు సరఫరాకు ఆక్సిజన్ కు అసలు సంబంధమే లేదన్నారు.. ఆక్సిజన్ కరెంటు అవసరం లేకుండానే పైప్ లైన్ ద్వారా సరఫరా అవుతుందని చెప్పారు.. వెంటిలేటర్ పై ఉన్న వారికి మాత్రమే కరెంటు సరఫరా అవసరం ఉంటుందని.. చనిపోయిన ఆరు మంది రోగులు వెంటిలేటర్ పై ఎవరూ లేరన్నారు

## ఇందిరమ్మ కాలనీలో సురక్షా క్యాంపు

- పాల్గొన్న మంత్రి వనిత



**కొవ్వూరు** జగనన్న సురక్ష కార్యక్రమంతో చిన్న చిన్న ఇబ్బందులతో ఉన్న ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందుతుందని రాష్ట్ర హోం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. శనివారం కొవ్వూరు టౌన్ ఇందిరమ్మ కాలనీలో, కొవ్వూరు రూరల్ మండలంలో వేములూరు, తొగుమ్మి గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపుల్లో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధృవపత్రాలను హోంమంత్రి తానేటి వనిత అందించారు. తొగుమ్మి గ్రామంలో కార్యక్రమం ముగిసిన అనంతరం వర్షంలో కూడా హోంమంత్రి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.
ఈ సందర్బంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి నూరు శాతం పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 99 శాతం మంది అర్హులకు పథకాలు అందుతున్నాయని, మిగిలిన ఒక్క శాతం అర్హులకు కూడా జగనన్న సురక్ష పథకం ద్వారా అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## ప్రమాదపు అంచున హుసేన్ సాగర్



హైదరాబాద్ : గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టుల్లో పెద్ద ఎత్తున వరద నీరు చేరుతోంది. భారీ వరదతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఇన్‌ఫ్లో అధికంగా వస్తుండటంతో ఆయా ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు వరద పోటు అధికంగా ఉంది. హుస్సేన్ సాగర్ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. తీవ్రస్థాయిలో హుస్సేన్‌సాగర్‌కు వరద తీవ్రస్థాయిలో పోటెత్తుతోంది. ఎడతెరిపిలేని వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్‌సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారా, పికెట్, కూకట్‌పల్లి నాళాల నుంచి హుస్సేన్‌సాగర్‌లోకి 40 వేల క్యూసెక్కుల వరద వచ్చిచేరుతోంది. హుస్సెనసాగర్‌లో నీటి మట్టం ఫుల్‌ట్యాంక్ లెవెల్ దాటింది. హుస్సేన్‌సాగర్ ప్రస్తుత నీటి మట్టం 513.62 మీటర్లుగా ఉంది. అలాగే హుస్సెన్‌సాగర్ ఫుల్‌ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లుగా ఉంది. తూముల ద్వారా హుస్సేన్‌సాగర్ నుంచి 5800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. అలాగూ ఉస్మాన్‌సాగర్‌కు కూడా వరద తాకిడి అధికంగా ఉంది. ఉస్మాన్‌సాగర్ ఇన్ ఫ్లో 800 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 1785.65 అడుగులకు చేరింది.మరోవైపు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఐఎండీ (ఎఓఆ) రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

## ఓర్వలేకనే టీడీపీ ఆరోపణలు

**విశాఖపట్నం** ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ విమర్శలు చేస్తోందని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవాలని టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆమె ధ్వజమెత్తారు. ఏపీలో 5.1 శాతం పేదరికం తగ్గిందని సర్వేలు చెబుతున్నాయని, ఇదంతా సీఎం జగన్ పాలనలో సాధ్యమైందని స్పష్టం చేశారు. కోవిడ్ సమయంలో ఎన్నో సహాయ కార్యక్రమాలను సీఎం జగన్ రాష్ట్రంలో అమలు చేశారన్నారు.టీడీపీ అంటే తెలుగ దర్దీ పార్టీ అని, మహిళలను మోసం చేసిన పార్టీ అని విమర్శించారు వరుదు కళ్యాణి. టీడీపీ అంటే తెలుగు దుర్యోధనుల పార్టీ అని కూడా ఎద్దేవా చేశారు వరుదు కళ్యాణి. మహిళా లోకం తలదించుకునేలా టీడీపీ నాయకురాలు అనిత మాట్లాడుతోందని, వంగలపూడి అనిత భాష అసహ్యంగా ఉందన్నారు. అనిత మాట్లాడే భాషను ఆమె పిల్లలే హర్షించరని, మహిళలు పేరెత్తే అర్హత కూడా టీడీపీ లేదన్నారు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.

## ఓటరు జాబితా రీవెరిఫికేషన్ సక్రమంగా జరగాలి

**గూడూరు** ఓటరు రీ వెరిఫికేషన్ కార్యక్రమంలో బూతు లెవెల్ ఆఫీసర్లతో టిడిపి పార్టీ ఏజెంట్లు కలిసి ఓటరు రీవెరిఫికేషన్ సక్రమంగా జరిగేలా చూడాలని టిడిపి బూతు లెవల్ ఏజెంట్లు మరియు క్లస్టర్ ఇన్చార్జిలను మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ పరిధిలోని బూతు లెవల్ ఏజెంట్లు మరియు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్టులో ఉన్న అవకతావకలపై చర్చించారు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు రివెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతుందని దీనిలో బూతు లెవెల్ ఆఫీసర్లతో పార్టీకి సంబంధించిన బూతు ఏజెంట్లు కలిసి వెరిఫికేషన్ చేస్తారని తెలిపారు. బూతు లెవల్ ఆఫీసర్లు ఒత్తిళ్లకు లొంగకుండా అవకతవకలు లేకుండా వెరిఫికేషన్ చేయాలని గత ఓటరు లిస్టులో పలువురు మృతి చెందిన ఓట్లు ఉన్నాయని అటువంటివి జరగకుండా చూడాలని కోరారు. ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో వాలంటరీల పాల్గొంటే వారిపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని బూతు ఏజెంట్లు కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్,బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, ఇజ్రాయిల్ ,శివకుమార్ ,పట్టాభి రెడ్డి ,నరసింహులు ,మట్టం శ్రావణి ,భారతి, శ్రీదేవి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు .

## స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

**విశాఖపట్నం** స్టీల్‌ప్లాంటు పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు.విశాఖకు వచ్చే నెలలో రాహుల్‌గాంధీని తీసుకువస్తామని, స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఉద్యమానికి ఆయన మద్దతు ప్రకటించనున్నారన్నారు.కచ్చితంగా స్టీల్ ప్లాంట్ ను కాంగ్రెస్ పార్టీ పరిరక్షిస్తుందని చెప్పారు.

## పవన్‌పై వ్యక్తిగత ఆరోపణలు ఆపాలి

గూడూరు : నసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత ఆరోపణలు చేయడం మానుకోవాలని వాలంటరీలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వైసీపీ నాయకులు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ వెల్లడించారు.

గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలసీలను ప్రజలకు తెలియజేయాలని ఈరోజు వెంకటగిరి లో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వాలంటరీలు వ్యక్తిగత సమాచారాన్ని తీసుకొని ప్రైవేటు సంస్థకు ఇస్తున్నారని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారని దీన్ని నాయకులు వక్రీకరించి వాలంటరీలను తప్పుగా మాట్లాడినట్లు ప్రచారం చేస్తున్నారని ఇప్పటికైనా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఇంద్ర వర్ధన్ ,ఉపాధ్యక్షులు విజయ్, విష్ణు, సనత్, శంకర్, సాయి, అన్వేష్, శివ తదితరులు పాల్గొన్నారు .

## ఆర్కే డైరీ ఆధారంగా శిరీషను అరెస్ట్ చేశాం

**విజయవాడ** మావోయిస్టు అగ్రనేత రామకృష్ణ (ఆర్కే) డైరీ ఆధారంగా అయన భార్య శిరిషను అరెస్టు చేసామని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐయే) వెల్లడించింది. ఆర్కే భార్య శిరీషతో పాటు దుడ్డ ప్రభాకర్ను అరెస్ట్ చేశాం. దుడ్డు ప్రభాకర్, శిరీష మావోయిస్టుల కోసం పనిచేస్తున్నారు. మావోయిస్టుల నుంచి పెద్దఎత్తున నిధులు అందుతున్నాయి. 2019 తిరియా ఎన్కౌంటర్లో ఇద్దరు పాల్గొన్నారు. మావోయిస్టుల కోసం రిక్రూట్మెంట్ కూడా చేస్తున్నారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా భారీ కుట్రకు ప్లాన్ వేసారని ఎన్ఐయే వెల్లడించింది.

## ఆటో బోల్తా..విద్యార్ధులకు గాయాలు

**గాజువాక** స్కూల్ పిల్లలు వెళుతున్న ఆటో రోడ్డు ప్రమాదంలో బోల్తా పడింది. సబ్బవరం మండలం నంగినారపాడు హై స్కూల్ విద్యార్థి విద్యార్థినిలు ఆటోలు వస్తుండగా మంగళ పాలెం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీని తప్పించిపోయి ఆటో బోల్తా పడడంతో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఒక విద్యార్థినికి తీవ్ర గాయాలు తగిలాయి. వారికి హాస్పిటల్లో చికిత్స చేస్తున్నారు.

## నెలనెలా ఏడుకొండల వెంకన్న సన్నిధికి చేరుతున్న

### నూజివీడు ప్రాంత రైతాంగం పండించిన పంటలు

**నూజివీడు** తిరుమల తిరుపతి శ్రీవారి వెంగమాంబ నిత్య అన్నదాన సత్రంకు ప్రతి నెలా నూజివీడు ప్రాంతం రైతులు పండించిన మామిడి,వంగ,దోస,బీర,మిర్చి, టమాటా వంటి పలు రకాల కూరగాయలు,పండ్లు అందిస్తున్నారు. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటూ పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరుతూ రైతన్న పండించిన పంటలను భక్త సమాజం పేరుతో భక్తులు కాయగూరలు సేకరించి టిటిడి వారి వాహనంకు తరలించే భాద్యత తీసుకుని సేవ చేస్తున్నారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పెద్ద తిరుపతి శ్రీవారికి 12టన్నుల కూరగాయలతో పాటుగా నెలా నెల ద్వారక తిరుమల అన్నదాన సత్రంకు కూడా కూరగాయలు, పండ్లు పంపించనున్నట్టుగా అద్దేపల్లి. సాయి,పామర్తి.శ్రీహరి, కేశవరావునక్కా.సత్యనారాయణలు తెలిపారు.

### తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలో ఫ్యాకల్టీగా డాక్టర్ సాకే భారతి

**అనంతపురం** అనంతపురం జిల్లా శింగనమల మండలం నాగుల గుడ్డం గ్రామానికి చెందిన సాకె భారతి చదువుపై ఉన్న మక్కువతో ఎన్ని ఆటంకాలు ఎదురైన ఎదుర్కొని రసాయన శాస్త్రంలో పిహెచ్ డి పట్టా పొందింది. తన కలను నెరవేర్చుకుంది.కష్టాల కడలి దాటుకుని, పేదరికాన్ని జయించి రసాయన శాస్త్రంలో పిహెచ్ డి పట్టా పొందిన సాకె భారతి నేడు ఎందికో స్ఫూర్తిగా నిలుస్తోంది. కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్లుగా.. కష్ట పడితేనే ఫలితం, చదువుకుంటేనే పేదరికం పోతుందని భావించి పూటగడవని స్థితిలో కూలీ పనులు చేస్తూ పిహెచ్ డి పొందటం సాధారణ విషయం కాదు. భారతి చేసిన ఈ పనికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మారుమూల గ్రామం నుంచి వచ్చి ఉన్నత విద్యకోసం భారతి చేసిన కృషి ఎందరికో ఆదర్శం. ముగ్గురు ఆడపిల్లల్లో మొదటి కూతురైన భారతి చిన్న తనం నుంచే కష్టాలను అనుభవించింది. చిన్న తనంలోనే మేనమామతో పెళ్లైన భారతి అతడి సాయంతో చదువును కొనసాగించింది. ఇదిలా ఉంటే తాజాగా ఎంఎల్ సీ కుంబా రవి బాబు సుమన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో డాక్టర్ భారతికి తిరుపతి యూనివర్సిటీలో ఫ్యాకల్టీగా అవకాశం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.
ఎంఎల్సీ కుంబ రవి బాబు మాట్లాడుతూ.. తిరుపతి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తో మాట్లాడానని రసాయన విభాగంలో టీచింగ్ అసిస్టెంట్ ఫ్యాకల్టీగా నియమించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరినట్లు వెల్లడించారు. వైస్ ఛాన్సలర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. డైరెక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తీసుకునే పరిస్థితులు ఉండవని దానికి నోటిఫికేషన్ ద్వారానే ఆ పోస్టులను భర్తీ చేస్తారని తెలిపారు. త్వరలోనే డాక్టర్ భారతి కెమిస్ట్రీ విభాగంలో టీచింగ్ ఫ్యాకల్టీగా చేరుబోతోందని వెల్లడించారు. డాక్టర్ భారతికి ముందుగా ఆర్థికంగా నిలదొక్కుకునే స్థోమతను కల్పించాలని దీనిలో భాగంగానే టీచింగ్ ఫ్యాకల్టీగా నియమించే ఏర్పాట్లు చేస్తున్నామని కుంబ రవి బాబు తెలిపారు.ఎంఎల్సీ కుంబ రవి బాబు మాట్లాడుతూ.. తిరుపతి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తో మాట్లాడానని రసాయన విభాగంలో టీచింగ్ అసిస్టెంట్ ఫ్యాకల్టీగా నియమించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరినట్లు వెల్లడించారు. వైస్ ఛాన్సలర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. డైరెక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తీసుకునే పరిస్థితులు ఉండవని దానికి నోటిఫికేషన్ ద్వారానే ఆ పోస్టులను భర్తీ చేస్తారని తెలిపారు. త్వరలోనే డాక్టర్ భారతి కెమిస్ట్రీ విభాగంలో టీచింగ్ ఫ్యాకల్టీగా చేరుబోతోందని వెల్లడించారు. డాక్టర్ భారతికి ముందుగా ఆర్థికంగా నిలదొక్కుకునే స్థోమతను కల్పించాలని దీనిలో భాగంగానే టీచింగ్ ఫ్యాకల్టీగా నియమించే ఏర్పాట్లు చేస్తున్నామని కుంబ రవి బాబు తెలిపారు.

## కోటీ 80లక్షలు సంపాదించిన మెదక్ రైతు

**మెదక్ :** టమాటా ధరల పెరుగుదలతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నప్పటికీ కొందరు రైతుల మోహాల్లో మాత్రం ఆనందం వెల్లివిరుస్తోంది. ఎక్కడెక్కడో రైతులు కోట్లు సంపాదించారని చాలా వార్తలు వచ్చాయి. ఇప్పుడు మాత్రం తెలుగు రైతే ఇప్పుడు వార్తల్లో నిలిచాడు. మెదక్‌లోని కౌడిపల్లి గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి జూన్ 15 నుంచి నెల రోజుల పాటు టమాటాలు అమ్మి కోటీ 80 లక్షలు సంపాదించారు. చదువు అబ్బకపోవడంతో ఆయన రైతుగా సెటిల్ అయ్యారు. చదువును పదోతరగతిలోనే ఆపేశారు. మొదట్లో వరి సాగు చేసే మహిపాల్ అందులో నష్టాలనే చూశారు. వరి సాగుతో లాభం లేదని గ్రహించి కూరగాయలు సాగు వైపు మొగ్గు చూపారు. ఇన్నాళ్లు పడిన శ్రమకు ఇప్పుడు ఫలితం లభించింది. నెల రోజులుగా పెరిగిపోతున్న టమాలా ధర కారణంగా మహిపాల్ పంట పండింది. దాదాపు 150 రూపాయలు పలుకుతున్న టమాటను విక్రయించి మంచి లాభాలను తెచుకున్నారు. మహిపాల్ సుమారు 8 ఎకరాల్లో టమాటా పంట పండించారు. జూన్ 15 నుంచి వచ్చిన దిగుబడిని అమ్ముతున్నారు. నెల రోజుల్లో కోటీ ఎనభై లక్షల రూపాయల సరకు అమ్మారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేస్తూ భూసారానికి అనుగుణంగా పంట మార్పిడీ చేస్తున్నట్టు మహిపాల్ తెలిపారు. అందుకే తన పొలంలో పండిన టమాట ఏ గ్రేడ్ రకానికి చెందిందని చెబుతున్నారు. అధిక వర్షాలకు కాస్త పంట నష్టం వాటిల్లిందన్నారు. అయితే ఇప్పటి వరకు 60 శాతం పంటనే అమ్మానని.. ఇంకా 40 శాతం పంట పొలంలోనే ఉందన్నారు. మిగతా 40 శాతం దిగుబడి అమ్మితే కచ్చితంగా తన ఆదాయం 2 కోట్లకు దాటిపోతుందన్నారు. మహిపాల్ రెడ్డి వద్ద దాదాపు వంద ఎకరాల భూమి ఉంది. నాలుగేళ్ల నుంచి 40పైగా ఎకరాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. మిగిలిన వాటిలో వరి లాంటి పంటలు వేస్తున్నారు. వ్యవసాయంలో కంటిన్యూగా ప్రయత్నిస్తుంటేనే లాభాలు చూడవచ్చని అంటున్నారు. ఎకరాకు రూ. 2 లక్షలు పెట్టుబడి పెడతానని.. సీజన్ బాగుంటే కచ్చితంగా మంచి లాభాలు వస్తాయని పెట్టుబడి ఎటూ పోదని అంటున్నారు మహిపాల్.

## బండిని దించిందెవరు.? ఫిర్యాదులు చేసిందెవరు.?

పనిచేసేవారు. కానీ ఇటీవల వలసలు పెరిగాయి. అధికారం కోసం అధిష్టానం కూడా వలసలను ప్రోత్సహించింది. దీంతో పార్టీలో క్రమంగా కాంగ్రెస్ పరిస్థితులు నెలకొంటున్నాయి. చిట్‌చాట్‌లు, ప్రెస్‌మీట్లు పెట్టడం, అధిష్టానానికి వ్యతిరేకంగా మాట్లాడడం, అధ్యక్షుడిపై ఫిర్యాదులు చేయడం ఇవన్నీ కాంగ్రెస్‌లో మాత్రమే కనిపించేవి. కానీ ప్రస్తుతం బీజేపీ నేతలు కూడా ఇదే విధంగా ప్రవర్తిస్తున్నారు. ముఖ్యమంగా ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరినవారే ఇలా వ్యవహరిస్తున్నారు. దీంతో వలస నేతలే బండిపై ఫిర్యాదు చేసి ఉంటారన్న అభిప్రాయం పార్టీ క్యాడర్‌లో నెలకొంది.

## రాజస్థాన్‌కు తాకిన మణిపూర్ ఘటన

జరుగుతున్న ఘటనలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సొంత పార్టీ నేత అనడంతో రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి విబేధాలు భగ్గుమన్నాయి. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే రాజేంద్ర గుఢాను మంత్రి పదవి నుంచి సీఎం అశోక్ గెహ్లాట్ తొలగించారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోట్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని వ్యాఖ్యలు రాజస్థాన్ ప్రజల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. అదే సమయంలో రెండున్నర నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా ప్రధాని స్పందించలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌లో అంత హింస జరిగితే కొన్ని సెకన్లలో మాత్రమే మోదీ మాట్లాడారని అందులో కూడా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అంటూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పేర్లు చెబుతూ రాజకీయం చేశారని విమర్శించారు. ఇలాంటి ప్రధానమంత్రిని తానెప్పుడూ చూడలేదని ఆక్షేపించారు.విదేశాలకు, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించే ప్రధాని మోదీ మణిపూర్‌కు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో, మణిపూర్‌లో బీజేపీ అధికారంలో ఉన్నా ఎందుకు హింసాత్మక ఘటనలను అడ్డుకోలేకపోతున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అదే కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఏదైనా రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరిగితే ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం, బీజేపీ ఏం చేసేదో అని అన్నారు. మణిపూర్‌లో వందకుపైగా అత్యాచార ఘటనలు జరిగాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారన్న అశోక్ గెహ్లాట్.. కానీ దాదాపు 4 వేల ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు నివేదికలు వెలువడుతున్నాయని చెప్పారు.మరోవైపు మంత్రి పదవి కోల్పోయిన రాజేంద్ర గుఢా సీఎం అశోక్ గెహ్లాట్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రాజస్థాన్‌లో శాంతి భద్రలను అదుపు చేసేందుకు సీఎం వద్ద ఉన్న హోం మంత్రిత్వ శాఖను సమర్థులైన వారికి అప్పగించాలని హితవు పలికారు. రాజేంద్ర గుఢా వ్యాఖ్యలను సమర్థించిన కేంద్రమమంత్రి అనురాగ్ ఠాకూర్ నిజాలు మాట్లాడే మంత్రిని పదవి నుంచి తొలగించారని మండిపడ్డారు. మణిపూర్‌లో రెండున్నర నెలలుగా హింసాత్మక ఘటనలు జరుగుతున్నా మహిళల నగ్న ఊరేగింపు వైరల్ కావడం దానిపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన వేళ పార్లమెంటు సమావేశాల మొదటి రోజు ఈ ఘటనపై ప్రధాని మోదీ తొలిసారి స్పందించారు. మణిపూర్‌లో జరిగిన ఘటన తీవ్ర బాధాకరమైందని పేర్కొన్న ప్రధాని రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మణిపూర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయా రాష్ట్రాల్లోని శాంతి భద్రలను పర్యవేక్షించాలని సూచించారు. మణిపూర్‌లో సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన జరిగితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడి రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముందు డబులు ఇంజిన్ సర్కార్ ఉన్న మణిపూర్ సమస్యను పరిష్కరించాలని చురకలు అంటిస్తున్నారు

## దివ్యాంగుల పింఛన్ పెంపు

సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఆసరా పింఛన్ల పెంపుపై ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. దేశంలో మునుపెన్నడూ లేనివిధంగా దివ్యాంగులకు రూ.4016కు పింఛన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణే అని చెప్పుకొచ్చారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రాష్ట్రంలోని 5 లక్షల మందికి దివ్యాంగుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియనుందని తెలిపారు. ఆసరా పింఛన్ల పెంపు బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.అయితే ఇటీవల నిర్వహించిన ఓ బహిరంగ సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్ పింఛను పెంపుపై ప్రకటన చేయగా ఇచ్చిన మాట మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కేసీఆర్ నిర్ణయంతో దివ్యాంగులు ఆనందంలో మునిగితేలుతున్నారు. అయితే తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు దివ్యాంగుల కోసం రూ.10 వేల 310 కోట్లు ఖర్చు చేసినట్లు నేతలు చెప్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఆసరా పింఛను రూ.500 మాత్రమే ఉండేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే రూ.3,016కు పెంచినట్టు గుర్తు చేస్తున్నారు. కాగా ఇప్పుడు మరోసారి వెయ్యి రూపాయిలు పెంచి 4016 రూపాయలు ఇస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే ఎన్నికల ముందు పింఛన్ పెంచటం వెనుక కచ్చితంగా స్ట్రాటజీ ఉందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## లారీ, ఆర్టీసి బస్సు ఢీ ..
## ఆరుగురు ప్రయాణికులు మృతి

**అన్నమయ్య :** పుల్లంపేట దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్న లారీని ఆర్టీసి బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఆరుగురు ప్రయాణికులు మృతి చెందారు. మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆర్టీసి బస్సు తిరుపతి నుంచి కడపకు వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనా స్థలానికి పోలీసులు, స్థానికులు చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మృతుల కుటుంబాలకు సమాచారాన్ని అందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు మృతి

**మెదక్** మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కంటైనర్ లారీ కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు నార్సింగి మండలంకు చెందిన మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తౌరియా నాయక్, ఆయన కుమారుడు సన్నీగా గుర్తించారు.

## కేసీఆర్ పోటీపై ఇంట్రెస్టింగ్ చర్చ

పార్టీలో కల్లోలం రేపుతోంది. అక్కడక్కడా అసంతృప్తి గళాలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. అంతే కాదు ప్రజల నుంచి సిట్టింగులకు నిరసన సెగలు కూడా అంటుతున్నాయనుకోండి. ఇక ఈ నేపథ్యంలో ఈసారి గులాబీ బాస్ ఎక్కడి నుంచి బరిలో దిగుతారనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే గతంలోనే గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కేసీఆర్ ఇప్పుడు కూడా అక్కడి నుంచే పోటీ చేస్తారా లేదా నియోజకవర్గాన్ని మారుస్తారా అన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఈ క్రమంలోనే తెరమీదికి పలు ఆసక్తిర చర్చలు వస్తున్నాయి. కేసీఆర్ ఈసారి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారంటూ శ్రేణుల్లో చర్చ మొదలైంది. ఇదిలా ఉంటే కామారెడ్డి నుంచి పోటీ చేస్తారంటూ మరో ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే కామారెడ్డి లేదంటే పెద్దపల్లి ఈ రెండింట్లో ఏదో ఒక స్థానం నుంచే పోటీ చేస్తారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆ వార్తలకు తగ్గట్టుగానే వారం రోజులుగా నియోజకవర్గ పార్టీ వర్గాలకు కూడా తెలియకుండా సర్వే బృందాలు పెద్దపల్లిలో సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పెద్దపల్లిలో ఆ పార్టీ అభ్యర్థులు 4 సార్లు పోటీ చేస్తే 3 సార్లు గెలుపొంది గులాబీ జెండా ఎగరేశారు. అయితే ఇక బీఆర్ఎస్‌కు ఆయువు పట్టయిన ఉత్తర తెలంగాణలో గతంతో పోలిస్తే పార్టీ ఇప్పుడు కొంచెం బలహీనపడుతున్నట్లుగా సర్వేలు చెప్తున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించి పట్టు సడలకుండా ఉండేందుకు గులాబీ బాస్ ప్రత్యేక దృష్టి పెట్టారని అందుకే గజ్వేల్‌ను వదిలిపెట్టి పెద్దపల్లి నుంచి బరిలోకి దిగాలన్న ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. అయితే 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి దాసరి మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. కానీ ఈసారి ఆయన గెలవటం కొంచెం కష్టమేనన్న అభిప్రాయాలు వస్తున్నాయి.మరోవైపు కేసీఆర్‌కు సెంటిమెంట్ అయిన గజ్వేల్ నుంచే మళ్లీ మూడోసారి పోటీ చేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించనున్నారంటూ మరికొందరు కూడా చెప్తున్నారు. అయితే గత రెండు దఫాలుగా కేసీఆర్‌కు ప్రత్యర్థిగా నిలిచిన ఒంటేరు ప్రతాప రెడ్డి ఈసారి బీఆర్ఎస్‌లోనే ఉండటం కేసీఆర్ మిగతా నియోజకవర్గాలపై దృష్టి పెట్టటంతో.. వేరే నియోజకవర్గాల నుంచే పోటీకి దిగుతారన్న వాదన వినిపిస్తోంది. ఇక ఇవన్నీ ఒక ఎత్తైతే మరికొందరు నాయకులు ఇంకో అడుగు ముందుకేసి కేసీఆర్ ఈసారి తెలంగాణ నుంచి కాకుండా మహారాష్ట్ర నుంచి పోటీకి దిగుతారని అది కూడా ఎంపీగా బరిలో దిగి.. మరాఠా గడ్డపై సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారంటూ చెప్పుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో గులాబీ బాస్ సెంటిమెంట్‌నే ఫాలో అవుతారా లేదా పార్టీ బలోపేతానికి కీలక నిర్ణయం ఏమైనా తీసుకుంటారా అన్నది వేచి చూడాల్సిందే.

## ఓటర్ల తనిఖీలో వాలంటీర్లు పాల్గొనడం
## రాజ్యాంగ విరుద్ధం

నిర్వహిస్తున్న ఓటర్ల తనిఖీ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్న దృశ్యాలు మీడియాలో ప్రసారం కావడంతో పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. ఓటర్ల తనిఖీలో ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని ఆరోపించారు. ఓటరు జాబితా తయారీ నుంచి ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడమే ప్రజస్వామ్యానికి నిజమైన అర్థమని పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, బూత్ లెవల్ అధికారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, వాలంటీర్లు ఇంటింటి సర్వే ప్రక్రియలో భాగమవుతున్నారని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగ ఉల్లంఘనే అని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని చెప్పారు. దీనిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, ఏపీలో అవసరమైన నిబంధనలు తక్షణమే అమలు చేయాలని భారత ఎన్నికల సంఘాన్ని జనసేనాని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు.

### ఇప్పటికే టీడీపీ ఫిర్యాదులతో కలెక్టర్లకు ఈసీ నోటీసలు

బీఎల్ఓలతో పాటు వెళుతున్న వాలెంటీర్‌ల ఫోటోలు తీసి ఎన్నికల కమిషన్ సీఈఓకు టీడీపీ ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన ఎన్నికల కమిషన్.. వాలెంటీర్‌లు వెళ్లిన జిల్లాల నుంచి వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేసింది. వాలెంటీర్‌లను ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియలో జోక్యం చేసుకోనివ్వకూడదని ఈసీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అక్రమాలను బహిర్గతం కాకుండా బీఎల్ఓలకు చెప్పేందుకు వాలెంటీర్‌లను కొంతమంది ఎమ్మెల్యేలు ప్రయోగిస్తున్నట్లు తెలుస్తోంది. బీఎల్ఓలతో వాలెంటీర్‌లు వస్తే వెంటనే ఫోటోలు తీసి పంపాలని టీడీపీ నేతలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు ఇచ్చింది. వాలెంటీర్‌ను వెంటపెట్టుకొని వెళ్లిన ఒక బీఎల్ఓను కర్నూలు అధికారులు సస్పెండ్ చేశారు. తెలుగుదేశం ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకొని మరికొంతమంది బీఎల్ఓలు, వాలెంటీర్‌లపై చర్యలు తీసుకునేందుకు ఈసీ అధికారులు సిద్ధమవుతున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా వాలెంటీర్‌ల జోక్యంపై ప్రతిపక్ష నేతలు ఫిర్యాదు చేశారు.

## లంకకు మరో రామసేతు.?

శ్రీలంక ప్రభుత్వం భారత సర్కార్ ముందు ప్రతిపాదనలు ఉంచింది. సముద్రంలో వంతెన నిర్మించాలని తాజాగా శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే తన భారత పర్యటనలో ప్రతిపాదన వెల్లడించారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే రెండు రోజుల పాటు భారత్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో వివిధ అంశాలు, ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇందులో భాగంగానే భారత్ – శ్రీలంక మధ్య పెట్రోలియం పైప్‌లైన్, ఇరు దేశాల మధ్య రాకపోకలను మరింత సులభతరం చేసేందుకు భూమార్గంలో వంతెన నిర్మాణానికి సంబంధించి శ్రీలంక అధ్యక్షుడు ప్రధాని నరేంద్రమోదీ ముందు ప్రతిపాదనలు ఉంచారు. వీటిని పరిశీలించిన ప్రధానమంత్రి వాటి నిర్మించడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య అంశాలపై చర్చించారు. గతేడాది శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న సమయంలో భారత్ అందించిన ఆపన్న హస్తం మరిచిపోలేనిదని రణిల్ విక్రమ సింఘే పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీలతో రణిల్ విక్రమ సింఘే భేటీ అయ్యారు.శ్రీలంకలో ఉన్న తమిళుల రక్షణ, గౌరవం కోసం ఆ దేశం అన్నిరకాల చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా రణిల్ విక్రమసింఘేకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. భారత తమిళులు శ్రీలంకకు వెళ్లి 200 ఏళ్లు పూర్తైన సందర్భంగా వారి కోసం రూ.75 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని ప్రకటించారు. పర్యాటకం, విద్యుత్తు, వాణిజ్యం, ఉన్నతవిద్య, నైపుణ్యాభివృద్ధి సహా ఇరుదేశాల అనుసంధాన రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా రణిల్ విక్రమసింఘేతో మోదీ భేటీకి సంబంధించి పీఎంఓ ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీలంకలో యూపీఐ చెల్లింపుల విధానంతో రెండు దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సంబంధాలు బలంగా ఉంటాయని తెలిపింది. ఇరుదేసాలు ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు విజన్ డాక్యుమెంట్‌ను ఆమోదించినట్లు పేర్కొంది. అదే సమయంలో తమిళనాడులోని నాగపట్టణం నుంచి శ్రీలంకలోని కంకేసంతురై పోర్టుల మధ్య ప్రయాణికుల కోసం ఓడ నడపాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. భారత్ అభివృద్ధి పొరుగు దేశాలకు, హిందూ మహాసముద్ర ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని రణిల్ విక్రమసింఘే వెల్లడించారు.

## వారసుడి కోసం గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రయత్నం

జిల్లా మంత్రి జగదీష్ రెడ్డితో సుఖేందర్ రెడ్డికి పెద్దగా సంబంధాలు లేకపోవడంతో తన కుమారుడికి అడ్డు రాకుండా ఉండేందుకు మంత్రితోనూ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు.

### మంత్రితో ఎలాంటి వివాదాలు లేవంటున్న గుత్తా సుఖేందర్ రెడ్డి

జిల్లా మంత్రి జగదీష్ రెడ్డికి తనకు మధ్య విభేదాలు ఉన్నాయన్న వాదనలను తోసిపుచ్చారు. అసలు తనకు మంత్రికి మధ్య విభేదాలు వచ్చే ఛాన్సే లేదన్నారు. మంత్రి ఆహ్వానం మేరకే తాను కుటుంబ సమేతంగా మంత్రి పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యానని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో భాగంగా తమకు అనుకూలమైన వారిని తమ ప్రాంతాలకు బదిలీ చేయించుకోవాలనే పట్టుదలలే జిల్లాలో నేతల మధ్య విభేదాలు రావడానికి ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. కానీ తాను శాసన మండలి ఛైర్మన్ గా ఎన్నికై నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు తాను అలాంటి వ్యవహారాల్లో ఏనాడూ జోక్యం చేసుకోలేదని అంటూనే సీఎం కేసీఆర్ వద్ద సైతం తాను జిల్లాకు సంబంధించిన ప్రజోపయోగమైన సమస్యలపై మాత్రమే చర్చిస్తాను తప్ప మరే ఇతర పైరవీల గురించి మాట్లాడే అలవాటు తనకు లేదని స్పష్టం చేశారు.

### కమ్యూనిస్టులతో పొత్తులు కీలకమన్న సుఖేందర్ రెడ్డి

రాజకీయాల్లో పారదర్శకంగా వ్యవహరిస్తున్న కారణంగానే తనకు జిల్లా మంత్రికి విభేదాలు తలెత్తే అవకాశమే లేదని ఆయన నొక్కి వక్కాణించారు. అంతే కాకుండా జిల్లాలో కొంత మంది అధికార పార్టీ నేతలు తమ ఒంటెద్దు పోకడలతో పార్టీలో గ్రూపులు సృష్టించి, గ్రూపు తగాదాలతో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని పరోక్షంగా ఆయన మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రానికి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టుల పొత్తు కీలకం కానుందని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## వివేకా కేసులో కీలక పరిణామాలు

సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో పొందుపర్చిన కీలక అంశాలు బయటికొచ్చాయి. "ఇంటికొచ్చి కలుస్తానంటూ 2019 మార్చి 22న సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి నాకు ఫోన్ చేశారు. నేను కడప, సైబరాబాద్ కమిషనరేట్ వెళ్లాల్సి ఉందని భారతికి చెప్పా. 'ఎక్కువ సమయం తీసుకోను' అంటూ భారతి మా ఇంటికి వచ్చేశారు. భారతితో పాటు విజయమ్మ, వైఎస్ అనిల్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి రావడంతో నేను ఆశ్చర్యపోయాను. లిఫ్ట్ వద్దే నిలబడి భారతితో మాట్లాడా. ఆ సమయంలో భారతి ఆందోళనగా కనిపించారు. నాన్న వివేకానందరెడ్డి మరణించాక తొలిసారి ఇంటికొచ్చినందుకు బాధగా ఉన్నారని అనుకున్నా.అయితే, ఇకపై ఏం చేసినా సజ్జల రామకృష్ణారెడ్డితో టచ్‌లో ఉండాలని భారతి చెప్పారు. దీంతో మీడియాతో మాట్లాడాలని సజ్జల నాకు సూచించారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఆలోచన కొంత ఇబ్బందిగా అనిపించి నేరుగా మీడియాతో మాట్లాడకుండా ఒక వీడియో రికార్డు చేశాను. నాన్న గది శుభ్రం చేసేటప్పుడు అక్కడే ఉన్న సీఐ శంకరయ్యపై ఫిర్యాదు చేస్తున్నట్లు వీడియో చేసి సజ్జలకు పంపించాను.దీంతో వీడియో కాదు ఈ అంశానికి ముగింపు పలికేలా ప్రెస్‌మీట్ పెట్టాలని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. జగనన్నతో పాటు వైఎస్ అవినాష్ రెడ్డి పేరు కూడా ప్రస్తావించాలని సజ్జల సలహా ఇచ్చారు. నేను అప్పటి వరకు అవినాష్ రెడ్డి పేరు ఎక్కడా ప్రస్తావించలేదు. కానీ, అవినాష్ రెడ్డి పేరు ప్రస్తావించాలని సజ్జల చెప్పినప్పుడు కొంత సంకోచించాను. అవినాష్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని మా నాన్న కోరుకోలేదని తెలుసు. కానీ, మా రెండు కుటుంబాల మధ్య దశాబ్దాలుగా విభేదాలు ఉన్నాయి.ఈ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి సలహా మేరకు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టాను. గదిని శుభ్రం చేయడంపై దర్యాప్తు చేయాలని మొదటి నుంచీ అడుగుతున్నా. పొరపాటు జరిగిందని తెలుసు కానీ, క్రిమినల్ మైండ్ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోలేదు. జగనన్నను ముఖ్యమంత్రిగా చూడాలని నాన్న (వివేకానందరెడ్డి) చాలా కష్టపడ్డారు. ఎవరో చేసిన పొరపాట్ల వల్ల మళ్లీ జగన్ నష్టపోవాలా అని ఆలోచించాను.ఇక, మార్చురీ బయట ఉన్నప్పుడు ఓ ఫిర్యాదు రాసుకొచ్చి సంతకం చేయమన్నారు. ఆ ఫిర్యాదులో తెలుగు దేశం పార్టీ నాయకుడు బీటెక్ రవితో ఆ పార్టీకి చెందిన ఇతర నాయకులపై ఆరోపణలు ఉన్నాయి. అప్పుడు వివేకా ఎన్నికల ప్రచారానికి టీడీపీ నేతలు భయపడ్డారని అవినాష్ రెడ్డి నాకు చెప్పారు. టీడీపీ నేతలు మనసులో ఏదో పెట్టుకొని ఈ నేరానికి పాల్పడ్డారని అవినాష్ అన్నారు. అయితే, ఆ ఫిర్యాదుపై నేను సంతకం చేయలేదు.2019 జూలైలో అవినాష్ రెడ్డిపై నాకు అసహనం మొదలైంది. వివేకా హత్య గురించి మా కుమారుడికి ముందే తెలుసునని గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి తల్లి ఒకరితో చెప్పారు. మృతి విషయం బయటకు రాకముందే కుమారుడికి తెలుసని ఆమె అన్నారు. అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డికి ఉదయ్ ప్రధాన అనుచరుడు కాబట్టి అనుమానం వచ్చింది. ఈ క్రమంలో వైఎస్ భారతి, సజ్జల రామకృష్ణారెడ్డి వాట్సాప్ చాట్ స్క్రీన్‌షాట్‌లను సీబీఐకి ఇచ్చాను" అని వాంగ్మూలంలో సునీత పేర్కొన్నట్లు సీబీఐ తన నివేదికలో పొందుపరిచింది.

## పర్సనల్ అటాక్‌కు
## నువ్వు రెడీ అయితే నేను రెడీ

విమర్శలు, సెటైర్లతో విరుచుకుపడ్డారు. తన పాత వీడియోలు, ఫొటోలపై సీఎం జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల లోకేశ్ మండిపడ్డారు. ఒక క్రిమినల్ నా క్యారెక్టర్ గురించి మాట్లాడుతున్నాడు అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు.

### చెల్లి వ్యక్తిత్వాన్నే కించపర్చిన క్యారెక్టర్ లెస్ ఫెలో జగన్

ఒక క్రిమినల్ క్యారెక్టర్ గురించి మాట్లాడుతున్నాడు, ఏపీలో అడుగుపెడితే కాళ్లు విరగ్గొడతా అని మా బాబు అనలేదు జగన్, మీ బాబే అన్నాడు, సొంత తండ్రే నిన్ను రాష్ట్రంలో అడుగుపెట్టవద్దని అన్నాడంటే నీ క్యారెక్టర్ ఎంత వరస్ట్ అర్థమవుతుంది. పదో తరగతి పేపర్లు కొట్టేసి నేను జైలుకెళ్లలేదు సొంత తల్లిని, చెల్లిని మెడ పట్టి బయటకి గెంటేసే చీప్ క్యారెక్టర్ నాది కాదు సొంత బాబాయ్ ని లేపిసి గుండెపోటు కథ చెప్పే క్యారెక్టర్ నాది కాదు సొంత చెల్లి క్యారెక్టర్ మంచిది కాదని చెప్పిన క్యారెక్టర్ లెస్ ఫెలో జగన్. నాకు క్యారెక్టర్ ఉంది క్యాలిబర్ ఉంది, ఏ తప్పు చెయ్యలేదు కాబట్టే జనంలో తలెత్తుకొని తిరుగుతున్నా. నీది చీప్ క్యారెక్టర్ కాబట్టే పరదాలు కట్టుకొని తిరుగుతున్నావ్. నాది కాలేజ్ లైఫ్ నీది జైల్ లైఫ్ నాకు కాలేజ్ మేట్స్ ఉంటే నీకు జైల్ మేట్స్ ఉంటారు. పర్సనల్ ఎటాక్ చేస్తానంటే నేను రెడీ నువ్వు రెడీనా? అంటూ సవాల్ విసిరారు.

### వాట్సాప్ లో చూడాల్సిన కర్మ నీకెందుకు జగన్.?

పీకడానికి ఏమి లేక పబ్జి ఆడుకుంటూ యూట్యూబ్ వీడియోలు చూసుకుంటున్నాడు. నాది స్విమ్మింగ్ పూల్ వీడియో చూశాడట. స్విమ్మింగ్ పూల్ లో స్విమ్మింగ్ చెయ్యకపోతే జాగింగ్ చేస్తామా? 20 సంవత్సరాల క్రితం ఫ్రెండ్స్ తో స్విమ్మింగ్ కి వెళ్ళాను అందులో తప్పేంటి? ఫ్రస్ట్రేటెడ్ బాయ్ జగన్ యూట్యూబ్ లో చూడాల్సిన కర్మ నీకెందుకు, నన్ను అడిగితే నేను స్విమ్మింగ్ చేసే వీడియో నీకు వాట్సప్ లో పంపేవాడిని. మాకు యూట్యూబ్ వీడియోలు అవసరం లేదు జగన్, గూగుల్ టేకవుట్ చాలు ఎవరు ఎవరికి కాల్ చేశారు, ఎంత టైం మాట్లాడుకున్నారు. వాళ్లిద్దరూ అన్నిసార్లు కాల్స్ ఎందుకు మాట్లాడుకున్నారో తెలిస్తే నీకు గుండెపోటు వస్తుంది.

### బాబాయి ఆత్మ జగన్ ను వెంటాడుతోంది

జగన్ కి ఆత్మలతో మాట్లాడే జబ్బు ఉంది. అన్ని ఆత్మలతో మాట్లాడి బాబాయ్ ఆత్మతో మాత్రం మాట్లాడటం లేదు. బాబాయ్ ఆత్మకి కోపం వచ్చింది. అందుకే బాబాయ్ ఆత్మ జగన్ ని వెంటాడుతుంది. సొంత చెల్లి సీబీఐకి వాంగ్మూలం ఇచ్చింది. ఏంటో తెలుసా? అది జగనాసుర రక్త చరిత్ర అని సొంత చెల్లి చెప్పేసింది. జగన్ ఇప్పుడు అడుగుతున్నా మొహం ఎక్కడ పెట్టుకుంటావ్? రాజకీయ కారణాలతోనే బాబాయ్ ని అబ్బాయిలు లేపేశారని చెల్లి చెప్పేసింది. కోల్డ్ వార్ కాస్తా బ్లడ్ వార్ గా మారింది అని చెల్లి వాంగ్మూలం ఇచ్చింది. ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు, కుంకుమ చెరిపేసింది ఎవరు? పిన్ని తాళి తెంచింది ఎవరు? చెల్లిపై నిందలు వేసింది ఎవరు? జగనా కాదా!

### మార్కాపురంలో చోటా నయీమ్ గ్యాంగ్

మార్కాపురంలో దొంగలు పడ్డారు. ఆ దొంగ గ్యాంగ్ పేరు చోటా నయీమ్ గ్యాంగ్. ఈ గ్యాంగ్ కి హెడ్ నాగార్జున రెడ్డి, తమ్ముడు కృష్ణమోహన్ రెడ్డి, మామ ఉడుముల శ్రీనివాస రెడ్డి, బావమరిది ఉడుముల అశోక్ రెడ్డి, పాండురంగా రెడ్డి ఈ చోటా నయీమ్ గ్యాంగ్ సభ్యులు. ఈ గ్యాంగ్ రాష్ట్రంలోనే అతి పెద్ద భూకుంభకోణానికి పాల్పడింది. మార్కాపురం మెడికల్ కాలేజ్ చుట్టుపక్కల ఉన్న రాయవరం, ఇడుపూరు, గోగులదిన్నె, గుబ్బారు గ్రామాల్లో 378 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేశారు. ఒక్కో ఎకరం విలువ ఎంతో తెలుసా? రూ. 2 కోట్లు. మొత్తం స్కాం విలువ రూ.750 కోట్లు. ఈ స్కాం వెనుక క్విడ్ ప్రో కో ఉంది. ఈ స్కాంలో జగన్ కి కూడా వాటా ఉంది. మెడికల్ కాలేజ్ వస్తుందని తెలుసుకుని కుందూరు సురారెడ్డి, మస్తాన్ వలీ, ఎల్లయ్య ఇలా అనేక మంది బినామీల పేర్లతో 378 ఎకరాలు కొట్టేసారు. ఆ ఆధారాలు నేను ఈ బహిరంగ సభ వేదికగా బయటపెడుతున్నా అని అన్నారు.

## 54 లక్షలమందికి
## కేసీఆర్ సమాధానం చెప్పాలి

మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన ఈ తొమ్మిదేళ్ల కాలంలో భర్తీ చేసిన పోస్టులు కేవలం 58,240 మాత్రమేనని షర్మిల ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 1.30 లక్షల పోస్టులు భర్తీ చేసినట్లుగా చెబుతోందని, కానీ అది అవాస్తవమని షర్మిల అన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వని ఘనత కేసీఆర్ దే అని ఎద్దేవా చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వడం తప్ప ఒక్కరికీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చింది లేదన్నారు. ఎన్నికలకు ఏడాది ముందు నోటిఫికేషన్లు అంటూ హడావుడి చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమన్నారు. తెలంగాణలో పేపర్ లీకేజీలతోనే కేసీఆర్ విశ్వసనీయత వెలుగులోకి వచ్చిందని మండిపడ్డారు. తెలంగాణలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు బిస్వాల్ కమిటీ చెప్పిందని, కానీ ఆ కమిటీ రిపోర్ట్ ను తుంగలో తొక్కి, ఖాళీల వివరాలను కప్పిపెట్టారని ఆరోపించారు. అసలు, అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం 20 వేల ఉద్యోగాలు ఇచ్చినా ఈ పాటికి దాదాపు 2 లక్షల ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. పరిపాలన చేతకాని బీఆర్ఎస్, ఉద్యోగాలు ఇవ్వలేక నిరుద్యోగులను బలి తీసుకుంటోందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఇస్తానన్న రూ.3,016 నిరుద్యోగ భృతి ఏమయిందని షర్మిల ప్రశ్నించారు. రాష్ట్రంలోని 54 లక్షల మంది నిరుద్యోగులకు కేసీఆర్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

## వివేకాహత్యకేసు విచారణలో సీబీఐ చేతులెత్తేసిందా?.

**– సీబీఐ ఛార్జ్‌షీట్ అబద్ధమైతే అజయ్ కల్లం,**
**కృష్ణమోహన్ రెడ్డి వాంగ్మూలాలు అబద్ధమేనా?.**

**– టిడిపి అధికార ప్రతినిధి జీవీ రెడ్డి**

**అమరావతి :** వివేకాహత్యకేసు విచారణలో సీబీఐ చేతులెత్తేసిందా?. నాలుగేళ్లు అధికారంలో ఉండి జగన్ ప్రభుత్వం ఏం చేసింది?. సీబీఐ ఛార్జ్‌షీట్ అబద్ధమైతే, నాలుగేళ్లు అధికారంలోఉండి జగన్ రెడ్డి ఎందుకు నిజాలు కనిపెట్టలేకపోయాడు?. వివేకానందరెడ్డి హత్య కేసులో ఎవరి పాత్రఏమిటో సీబీఐ స్పష్టంగా తేల్చాకకూడా సిగ్గులేకుండా సాక్షిపత్రికలో విషప్రచారం చేస్తారా?. హత్యకేసు విచారణపై చంద్రబాబు వేసిన సిట్‌ను జగన్ ఎందుకు నీరుగార్చారు?. సీబీఐ అధికారుల్ని బెదిరించడం, వారిపై తప్పుడు కేసులు పెట్టి, పోలీసులతో వారి విధి నిర్వహణను ఎందుకు అడ్డుకున్నారు?. " జీవీ రెడ్డి ప్రశ్నించారు."సీబీఐ ఛార్జ్‌షీట్ అబద్ధమైతే అజయ్ కల్లం, కృష్ణమోహన్ రెడ్డి వాంగ్మూలాలు అబద్ధమేనా?. ఐ.ఏ.ఎస్ అధికారిగా ఉండి అజయ్ కల్లం జగన్ ప్రలోభాలకు లొంగి, హత్యకేసు వివరాలు దాచడం సిగ్గుచేటు. టీడీపీ ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీగా పని చేసిన వ్యక్తి, సలహాదారు పదవికోసం వ్యక్తిత్వం చంపుకొని ఇంతకు దిగజారాలా?. వివేకా హత్యకేసు మొత్తం కొలిక్కివచ్చాక జగన్.. అతని అవినీతి మీడియా ఇంకెన్నికట్టుకథలు అల్లుతుందో ప్రజలు గమనించాలి." అని జీవీ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నకిలీ డాక్యుమెంట్లతో
## సిమ్ కార్డులు విక్రయిస్తే కఠిన చర్యలు

**– ప్రజలు తమ ఆధార్, పాన్, ఇతర గుర్తింపు డాక్యుమెంట్లను ఎవరికీ ఇవ్వవద్దు**

**– జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ సూచన**

**కడప :** జిల్లాలోని కొందరు ఏజెంట్లు, సిమ్ కార్డు విక్రయదారులు నకిలీ డాక్యుమెంట్లతో విచ్చలవిడిగా సిమ్ కార్డులు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి వారిపై నిఘా ఉంచామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ హెచ్చరించారు. తప్పుడు ఆధార్ ద్వారా సిమ్ కార్డులు విక్రయించడం చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్.పి గారు తెలిపారు. అపరిచితులెవరు

అడిగినా ఆధార్, పాన్ లాంటి కీలక గుర్తింపు కార్డులు ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు. ఇతరుల ఆధార్ గుర్తింపుతో మొబైల్ సిమ్ కార్డులు పొంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. వ-ఐజఅ అప్ డేట్ మోసాలకు, ఆన్ లైన్ మోసాలు, తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడే నేరగాళ్లు అక్రమంగా వినియోగిస్తున్నారన్నారు. సరైన ఆధారాలు ఉన్నవారికే సిమ్ కార్డులు విక్రయించాలి:సరైన ఆధారాలు ఉన్నవారికే సిమ్ కార్డులు విక్రయించాలని సిమ్ కార్డు విక్రేతలకు ఎస్.పి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన సిమ్ కార్డు విక్రేతలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.పి హెచ్చరించారు.

# మైండ్ గేమే ఆయుధంగా
# రాజకీయ ఎత్తులు

- అంచనాలకు సైతం అందని రాష్ట్ర రాజకీయాలు
- మూడు ప్రధాన పార్టీలది ఒకే వరస
- భారీగా వలసలపై లీకులతో మైండ్ గేమ్
- కర్ణాటక ఫలితాలతో రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు
- వలసలతో జోరుమీదున్న హస్తం పార్టీ.
- రాజకీయమంతా జంప్ జిలానీల చుట్టే
- గులాబి పార్టీలో గుప్పుమంటున్న అసమ్మతి రాగాలు.
- అధ్యక్షుని మార్పుతో కమలం పార్టీ లక్ష్యం అధిగమించేనా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుచున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహా ప్రతివ్యూహాలతో ఆధిపత్యం కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి.గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీఆర్ ఎస్, బీజేపి, కాంగ్రెస్ పార్టీలు మూడు ఒకే దారిలో అడుగులు వేస్తు మైండ్‌గేమ్‌నే ఆయుధంగా చేసుకుని రాజకీయ వలసలపై లీకులిస్తున్నాయి. ఈ వలస రాజకీయాలు ప్రతిపార్టీలో కనిపిస్తుండటం తో ఏ నాయకుడు ఎప్పుడు ఎక్కడ ఉంటారో ఎటు వైపు మొగ్గు చూపుతారో తెలియని పరిస్థితి. తెర వెనుక జరిగే రాజకీయంలో ప్రధాన పార్టీల లక్ష్యం ఏంటి.?తెలంగాణలో ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఎన్నికల కమిషన్ ఇందుకోసం సన్నాహాలు మొదలు పెట్టడంతో ప్రధాన పార్టీలన్నీ వ్యూహా ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. రకరకాల అస్త్రాలతోప్రత్యర్థులను ముప్పు తిప్పలు పెట్టే మాస్టర్ మైండ్ గేమ్‌లకు తెరతీస్తున్నాయి. ఇందులో అధికార బీఆర్‌ఎస్‌తోపాటు ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికే ఎమ్మెల్యే ఎంపీ స్థాయి నేతలతో కిక్కిరిసిపోయిన బీఆర్ఎస్ పార్టీ కూడా వలస రాజకీయాలను ప్రోత్సహిస్తుండటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఉద్యమ పార్టీ నుంచి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ మొదట్లో కాంగ్రెస్, తెలుగుదేశం బీజేపీ నేతలను చేర్చుకుంది. ఇలా ఒక్కో నియోజకవర్గం నుంచి ఇద్దరు ముగ్గురు నేతలు తయారు కావడంతో ఈ ఎన్నికల్లో కొత్తగా ఎవరినీ చేర్చుకోవద్దని తొలుత భావించింది. ఐతే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తుండటంతో బీఅర్ఎస్ పార్టీ ప్రతివ్యూహాలు రచిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే స్థాయి నాయకులపై ఆకర్ష్ వల విసురుతుండటంతో ఆ పార్టీలను క్షేత్ర స్థాయిలో దెబ్బ తీసేందుకు ఆయా పార్టీల కార్యకర్తలు, ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులను టార్గెట్ చేస్తోంది బీఆర్ఎస్.బీఆర్ఎస్‌ను పడగొట్టడమే లక్ష్యంగా డబుల్ ఇంజిన్ సర్కారు నినాదంతో ఈ వలసలకు ముందుగా తెరతీసింది బీజేపీ. గ్రేటర్ ఎన్నికల నుంచి వలస రాజకీయాన్ని నమ్ముకున్న కమలం పార్టీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నాయకులను టార్గెట్ చేసి కమలం గూటికి చేర్చింది. దీంతో బీజేపీకి మంచి మైలేజ్ వచ్చింది. ఒకానొక సమయంలో అధికార బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా తెలంగాణలో చాలా మంది నేతలు బీజేపీ వైపు చూశారు. ఫలితంగా ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, విజయశాంతి, మాజీ మంత్రి చంద్రశేఖర్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి వంటి సీనియర్లు బీజేపీ గూటికి చేరారు. ఇలా మంచి ఊపుమీద కనిపిస్తున్న బీజేపీకి కర్ణాటక ఎన్నికల తర్వాత గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ పరిస్థితుల నుంచి తేరుకున్న బీజేపీ మళ్లీ చేరికలపై ఫోకస్ పెట్టింది. బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రమాణస్వీకారం పూర్తి కావడంతో ఇక పార్టీ విస్తరణే లక్ష్యంగా అడుగులు వేయనుందని పరిశీలకులు చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీ ఆకర్ష్ ఆపరేషన్లతో కుదేలైంది. అయితే అనూహ్యంగా కర్ణాటక ఎన్నికల తర్వాత పరిస్థితులన్నీ మారిపోయాయి. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి బయటికి వెళ్ళడమే కాని పార్టీలోకి రావడమనేది ఉండేది కాదు. కాని ఈ మధ్య పరిస్థితులు పూర్తిగా ఆరిపోయాయి ఆగిపోయింది. అవుట్ గోయింగ్ ఆగిపోయి ఇన్‌కమింగ్ లు ఒక్కసారిగా పెరిగిపోవడంతో పాటు పార్టీలో చేరతామని కాల్స్ చేస్తున్నవారు ఎక్కువయ్యారు. ఇదే సమయంలో అధికార బీఆర్ఎస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు చేరుతున్నారంటు ప్రకటనలు చేస్తోంది కాంగ్రెస్. ఇందుకు అనుగుణంగా ఖమ్మం నుంచి సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సహా 33 మంది నేతలను పార్టీలో చేర్చుకుంది. ఆ తర్వాత గద్వాల్ జడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య అండ్ టీమ్ కాంగ్రెస్ గూటికి చేరారు. ఇక మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఈ నెల 30న కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇదే ఊపులో మరికొంత మంది కాంగ్రెస్ గూటికి వస్తారంటు కొన్ని పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. మాజీ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, వేముల వీరేశం, తీగల కృష్ణారెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు మాజీ మంత్రులు, మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్ గూటికి చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా మూడు పార్టీలు ఎవరికి వారే ఎత్తులు పైఎత్తులతో రాజకీయాన్ని రసకందాయంగా మార్చేస్తున్నారు. మూడోసారి గెలవాలని బీఆర్ఎస్ డబుల్ ఇంజిన్ నినాదంతో బీజేపీ కాంగ్రెస్‌తోనే భవిష్యత్ అంటు హస్తం నేతలు విసురుతున్న పాచికలు రాజకీయ చదరంగాన్ని తలపిస్తున్నాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీకి చెయ్యిస్తారో ఎటు నుంచి ఎటు వైపు జంప్ చేస్తారో ఎవరి మదిలో ఏముందో అంతుబట్టని విధంగా రాష్ట్ర రాజకీయం ఆసక్తికరంగా మారిపోయింది. మరిపై చెయ్యి ఎవరు సాదిస్తారో వేచి చూడాల్సిందే.

## రామగుండం అంతా
# గుంతల మయం

- ప్రజల సమస్యలు పట్టని పాలకులు అధికారులు
- చోద్యం చూస్తున్న ప్రతిపక్ష నాయకులు



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) గుంతలమయంగా రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ 5వ డివిజన్ రోడ్లు పట్టింపులేనీ పాలకులు మల్కాపూర్ నర్రశాలపల్లి శ్రీనగర్ కాలనీ ప్రశాంతి నగర్ లకు వెళ్లే రోడ్లు గుంతలు ఏర్పడటంతో ప్రజలు రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. రామగుండం కార్పొరేషన్ 5వ డివిజన్ లోని రాజీవ్ రహదారి శ్రీనగర్ కాలనీ మల్కాపూర్ రోడ్డు ఏంటి పిసి ఎస్బిఐ బ్యాంకు నుండి ఎన్ టి పి సి పునరావాస గ్రామమైన నర్రశలపల్లి వెళ్లే ప్రధాన దారి ప్రశాంతి నగర్ రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయి. వర్షంతో బురద గుంతల్లో నీరు నిండటం తో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే రామగుండం మేయర్ రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ గా 5వ డివిజన్ కార్పొరేటర్ మున్సిపల్ అధికారులు స్థానిక పరిశ్రమల సి ఎస్ ఆర్ అధికారులు స్పందించి వెంటనే కొత్త రోడ్లను నిర్మించి ప్రజలను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తున్నాను లేనియెడల ప్రజలతో మమేకమై ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం మొహ్మద్ రహీమ్ కాంగ్రెస్ నాయకులు.

## రేషన్ డీలర్ల సమస్యలను
# వెంటనే పరిష్కరించాలి

- జాతీయ రేషన్ డీలర్ల అధ్యక్షుడు కాచం కృష్ణమూర్తి గుప్త



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** న్యూ ఢిల్లీలోని తాల్ కటోర ఇండోర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియంలో రేషన్ డీలర్ల సమస్యలపై ఈనెల 26 జూలై న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు ఎంపీలు హాజరవుతారని ఐదు లక్షల 38 వేల రేషన్ షాప్ ల ద్వారా అందిస్తున్న డీలర్ల సమస్యలపై వన్ నేషన్, వన్ రేషన్ షాప్, వన్ కమిషన్, మా సమస్యల ను వెంటనే పరిష్కరించాలని కేంద్ర .ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మా సమస్యలను పట్టించుకోకుండా మా బాధను అర్థం చేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ విధానాన్ని వెంటనే మార్చుకోవాలని రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రతి రేషన్ డీలర్లకు 50 వేల రూపాయల కమిషన్ ఇవ్వాలని ఈ సందర్భంగా జాతీయ రేషన్ డీలర్ల అధ్యక్షుడు కాచం కృష్ణ మూర్తి గుప్త అన్నారు.



## వంద రోజుల ప్రణాళికా వ్యూహంలో
# కమలనాథులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర రాజకీయాలు రంగులు మారుచున్నాయి. ఈనేపద్యంలో రాష్ట్ర బీజేపీలో సంస్థాగత మార్పులు చేసిన తరువాత దూకుడుగా వ్యవహరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది. ఎన్నికలకు ఐదు నెలలు మాత్రమే సమయం ఉండడంతో ఈ ఐదు నెలల్లో పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేసి ఎన్నికల బరిలో నిలవాలని కమలనాథులు ప్రయత్నిస్తున్నారు. ఇక తాజాగా బీజేపీ చీఫ్ గా కిషన్ రెడ్డి అధికారికంగా బాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈయన పార్టీ తదుపరి కార్యచరణపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాబోయే వంద రోజులు బీజేపీ నేతలంతా నిత్యం ప్రజల్లో ఉండే విధంగా కమలం పార్టీ నిర్ణయించింది. తాజాగా జరిగిన సమావేశంలో వంద రోజుల ప్రణాళికపై కమలనాథులు కసరత్తులు చేశారు.ఈ వంద రోజుల్లో నిత్యం ప్రజల్లో ఉంటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు రాష్ట్ర బీజేపీ అద్యక్షులు కిషన్ రెడ్డి సూచించారని సమాచారం.అలాగే ఈ నెలాఖరు లోగా ఎన్నికల కమిటీ వేసి పూర్తి స్థాయిలో ప్రచారంపై దృష్టి పెట్టాలని బీజేపీ భావిస్తోంది. కాగా కర్నాటక ఎన్నికల తరువాత తెలంగాణ బీజేపీలో కొంత దూకుడు తగ్గడం, నేతల్లో ఉన్న విభేదాలు తెరపైకి రావడంతో బీజేపీ అంతర్గతంగా సతమతమవుతోంది. ఈ నేపద్యంలోనే అధిష్టానానికి సంస్థాగత మార్పులు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. కాగా ఎన్నికల ముందు మార్పులు చేసి బీజేపీ అధిష్టానం కొంత సాహసం చేసిందని చెప్పక తప్పదు ఎందుకంటే ఐదు నెలల్లో మళ్ళీ కొత్త నాయకత్వంలో పార్టీ ముందుకు సాగాల్సి ఉంటుంది. మరి పార్టీని ముందుకు నడిపేందుకు అధ్యక్ష పదవి చేపట్టిన కిషన్ రెడ్డి వంద రోజుల వ్యూహానికి సిద్దమయ్యారు. మరి ఈ వంద రోజుల్లో బీజేపీలో ఏమైనా మార్పు వస్తుందా లేదా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటుందా అనేది చూడాలి.

## హిమాన్షు కొత్త పాట కోసం
# ఆత్రుతగా ఎదురు చూస్తున్నా

- ఈ నెల 24న కొత్త పాటను విడుదల చేయనున్నట్టు తెలిపిన హిమాన్షు
- పాటను అందరూ ఎంజాయ్ చేస్తారంటూ ట్వీట్
- గతంలో కూడా ఒక పాటను పాడిన హిమాన్షు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు మరో కొత్త సాంగ్ తో అలరించబోతున్నారు. తన కొత్త పాటను ఈ నెల 24న విడుదల చేయనున్నట్టు ట్విట్టర్ ద్వారా హిమాన్షు తెలిపాడు. ఈ పాటను మీరంతా ఆస్వాదిస్తారని ట్వీట్ చేశారు. తన కొడుకు పాట విడుదలవుతుండటంపై కేటీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. హిమాన్షు పాట కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని కేటీఆర్ చెప్పారు. హిమాన్షు గతంలో కూడా పాట పాడిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన ప్రముఖ గాయకుడు, గేయ రచయిత జాకబ్ లాసన్ పాడిన 'గోల్డెన్ అవర్' సాంగ్ ను ఆలపించాడు. అమెరికన్ యాక్సెంట్ లో ఆంగ్ల యాసను హిమాన్షు ఉచ్చరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇప్పుడు పాడబోయే పాట ఎలా ఉండబోతోందనే ఆసక్తి సర్వత్ర నెలకొంది.

# బీసీల చూపు బిజెపి వైపు

**- బిజెపి పార్టీ బీసీలను బలోపేతం చేస్తుందా - బీసీ యువతకు అసెంబ్లీ టికెట్లు కేటాయిస్తుందా**

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం బీసీలు ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలు బీసీ నాయకులపై బీసీ కులాల పై బీసీ రాగం పాడుతున్నారని ఎన్నికల సమర్పిస్తున్న వేళ బీసీల ఓట్లు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు కీలకం కావడంతో బీసీలను తమ వైపుకు తిప్పుకునేలా అన్ని పార్టీలు బీసీ నాయకులతో చర్చలు ప్రారంభించారు. కానీ బిజెపి అగ్ర నాయకులు మాత్రం ఈటల రాజేందర్ కు ఎన్నికల ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించడంతో ప్రతి బీసీ నాయకుడు బిజెపి వైపు చూస్తున్నారా.? బడుగు బలహీన వర్గాలకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చే బీసీ నాయకుడుగా ప్రజల్లో పేరు ఉన్న ఈటెల రాజేందర్ అన్ని బీసీ కుల సంఘాల నాయకులతో పరిచయాలు ఉండడంతో బిసి యువత బిజెపి వైపు చూస్తుంది అనడానికి రాజేందర్ కు బీసీ నాయకులకు మధ్య ఉన్న సంబంధమే కారణమా.? ఈనెల 26వ తేదీన నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్లో ఈటెల రాజేందర్ కు బిసి సమాజ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రమాణ స్వీకారం చేయకముందే బీసీలు తమకు అండగా ఉంటామని చెప్పుకోవడానికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలుస్తోంది. ఇప్పటికే ఈటెల రాజేందర్ కు అన్ని బీసీ సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు కీలక పాత్ర పోషిస్తారని ఎన్ని రాజకీయ పార్టీలు బీసీల పాట పాడుతున్న అన్ని కులాలతో సంబంధం ఉన్న ఈటెల రాజేందర్ కు అన్ని బీసీ కులాలు మద్దతుగా నిలుస్తాయని అందుకే బిజెపి అధినాయకత్వం ఆలోచించి బిజెపి పార్టీలో కీలకమైన పదవిని అప్పచెప్పిందని చర్చ జరుగుతుంది. ప్రమాణ స్వీకారం తర్వాత ఈటెల రాజేందర్ తన చతురతను ప్రదర్శిస్తాడా.? అన్ని కులాల యువత ఈటెల రాజేందర్ కు తోడుగా నిలబడడంతో ఈటలకు బీసీలపై పట్టు సాధిస్తాడని రానున్న రోజుల్లో ఈటల రాజేందర్ కు బీసీ కులాలన్నీ బాసటగా నిలుస్తాయని బీసీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588